# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్ - శుక్రవారం - 08- నవంబర్ - 2024 సంపుటి : 8 సంచిక : 319 పేజీలు : 8 వెల : రూ.5

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | GUNTUR | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA




బీహార్, ఉత్తరప్రదేశ్‌లో ఛట్ పూజ సందర్భంగా సూర్యభగవానుడికి సంధ్యా అర్ఘ్యం ఇస్తున్న మహిళలు



## లోక్ అదాలత్ కేసుల పరిష్కారంలో తెలంగాణ టాప్

జాతీయ స్థాయిలో మొదటి స్థానం

3

## యాదాద్రిలో సీఎం పుట్టిన రోజు

### ఆలయంలో కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు

### ఆలయ అధికారులతో సమీక్ష

### మూసీ పరివాహక ప్రాంతంలో పాదయాత్ర



**హైదరాబాద్, నవంబర్ 7, మనం న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు తన పుట్టిన రోజును జరుపుకోనున్నారు. ఉదయం 8 గంటలకు కుటుంబ సమేతంగా యాదాద్రికి వెళ్లి ఉదయం 8:45 గంటలకు యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేయనున్నారు. ఉదయం 10 గంటలకు అధికారులతో ఆలయ అభివృద్ధిపై సీఎం సమీక్ష నిర్వహించనున్నారు. అనంతరం మూసి పునరుజ్జీవ ప్రజా చైతన్య పాదయాత్ర ప్రారంభించనున్నారు.

**ప్రజా చైతన్య పాదయాత్ర**

మధ్యాహ్నం 1 గంటకు వలిగొండ మండలం సంగెం నుంచి సీఎం రేవంత్ రెడ్డి ప్రజా చైతన్య పాదయాత్ర చేపడుతారు.

...మిగతా 2లో

## ఉడుత ఊపులకు అదరంబెదరం

- జైలుకు వెళ్లడానికి సిద్ధం
- మంచిగా యోగా చేసుకుంటా
- ఆరోగ్యంగా బైటికొస్తా
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

2




### ఆర్టికల్ 370 కోసం

# అసెంబ్లీలో కొట్టుకున్న ఎమ్మెల్యేలు..

### ఆర్టికల్ 370ని పునరిద్ధరించాలని తీర్మానం.. బీజేపీ వర్సెస్ ఎన్సీ



**జమ్మూ, నవంబర్7:** 370 ఆర్టికల్‌ను పునరుద్ధరించాలని జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీలో తీవ్ర గందరగోళం నెలకొంది. ఎమ్మెల్యేలు ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. పిడి గుద్దులు గుద్దుకుంటూ సభలో వాగ్వాదానికి దిగారు. అవామీ ఇత్తెహాద్ పార్టీ ఎమ్మెల్యే, ఇంజనీర్ రషీద్ సోదరుడు ఖుర్షీద్ అహ్మద్ షేక్ ఆర్టికల్ 370పై బ్యానర్ను ప్రదర్శించడంతో సభలో గందరగోళం మొదలైంది. ఆ తర్వాత, బ్యానర్ ప్రదర్శనపై శాసనసభలో విపక్ష నేత బీజేపీ ఎమ్మెల్యే సునీల్ శర్మ అభ్యంతరం వ్యక్తం చేశారు. వాగ్వాదం జరిగిన వెంటనే మార్షల్స్ జోక్యం చేసుకుని ఎమ్మెల్యేలను నిలవరించే ప్రయత్నం చేశారు. ఎమ్మెల్యే ఖుర్షీద్ స్పీకర్ కక్ష సాధింపు చర్యలకు పాల్పడ్డారని బీజేపీ నేతలు విమర్శించారు. ఈ ఘటనపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రవీందర్ రైనా స్పందిస్తూ, ఎన్సీ, కాంగ్రెస్ పార్టీలు భారత వ్యతిరేక భావాలను పెంచి పోషిస్తున్నాయన్నారు. కాంగ్రెస్ కా హాత్ పాకిస్థాన్ కే సాత్, కాంగ్రెస్ కే హాత్ టెర్రరిస్టుల కే సాత్ అని విమర్శించారు. జమ్మూ కాశ్మీర్ శాసనసభలో బుధవారం ఆర్టికల్ 370 పునరుద్ధరణ తీర్మానంపై అసెంబ్లీలో తీవ్ర గందరగోళం నెలకొంది. ఉప ముఖ్యమంత్రి సురీందర్ చౌదరి ప్రత్యేక హోదాను పునరుద్ధరించడానికి తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. కాగా కేంద్రప్రభుత్వం ఆర్టికల్ 370ను 2019 ఆగష్టు5న రద్దు చేసింది. ఆర్టికల్ 370 పునరుద్దరించాలని ఎన్సీ ప్రభుత్వం తీర్మానం చేయడంతో బీజేపీ సభ్యులు తీర్మాన ప్రతులను చించి శాసనసభ వెల్ లోకి విసిరారు. ఈ సమయంలో షేక్ ఖుర్షీద్ వెల్ వద్దకు వెళ్లేందుకు ప్రయత్నించగా, అసెంబ్లీ మార్షల్స్ అడ్డుకున్నారు. తీర్మానాన్ని ఆమోదించాలంటూ ఎన్సీ సభ్యులు నినాదాలు చేశారు. ఆర్టికల్ 370 పునరుద్దరించాలంటూ పీడీపీ, ఎన్సీ కోరుతున్నాయి. మరోవైపు ఎన్సీ ఇటీవల జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకున్నప్పటికీ ప్రభుత్వంలో కాంగ్రెస్ భాగస్వామ్యం కాలేదు. పీడీపీ 370 పునరుద్దరణ కోసం శాసనసభలో తీర్మానం చేయాలని డిమాండ్ చేయగా.. తాజాగా ఎన్సీ ప్రభుత్వం ఈ తీర్మానాన్ని శాసనసభలో ప్రవేశపెట్టింది. ఈ తీర్మానాన్ని బీజేపీ వ్యతిరేకించడంతో.. ఎన్సీ, బీజేపీ సభ్యుల మధ్య తీవ్ర వాగ్వాదానికి దారి తీసింది.



### మరణ శిక్షపై సీజేఐ ప్రశ్న

### ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లాయర్ అద్భుత సమాధానం

**ఢిల్లీ, నవంబర్ 7:** భారత న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ ఏఐ లాయర్ పనితీరును పరిశీలించారు. ఈ నేపథ్యంలే ఓ ప్రశ్నను ఆయన సంధించారు.అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టులో గురువారం ఆసక్తికర ఘటన జరిగింది. భారత న్యాయమూర్తి జిస్టిస్ డివై చంద్రచూడ్ ఏఐ సాంకేతికత పనితీరును పరీక్షించారు. నేషనల్ జ్యుడిషియల్ మ్యూజియం ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఆయన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా ఏర్పాటైన వర్చువల్ లాయర్‌తో ముచ్చటించారు.ఈ సందర్భంగా ఆయన ఓప్రశ్నను సంధించారు. మరణశిక్ష రాజ్యాంగబద్ధమేనా?

...మిగతా 2లో

### అసెంబ్లీ కార్యదర్శికి అర్హత లేదు..

### సింగిల్ జడ్జి సీరియస్



**హైదరాబాద్, నవంబర్ 7, మనం న్యూస్:** ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై హైకోర్టులో ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనం మరోసారి విచారణ జరిపింది.అనర్హత అంశంపై అసెంబ్లీ కార్యదర్శి దాఖలు చేసిన పిటిషన్‌పై సింగిల్ జడ్జి సీరియస్ అయ్యారు.'అనర్హత' అంశంపై అసెంబ్లీ కార్యదర్శి దాఖలు చేసిన పిటిషన్‌పై

...మిగతా 2లో

## మూసిలో నిలబడండి

### కేసీఆర్, కేటీఆర్‌కు కాంగ్రెస్ సవాల్

యాదాద్రి, నవంబర్ 7, మనం న్యూస్ : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూసీ పునరుజ్జీవ పాదయాత్ర చేయనున్నారు. ఈ నేపథ్యంలో భువనగిరి కాంగ్రెస్ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పలు కీలక విషయాలు వెల్లడించారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేపు మూసీ పునరుజ్జీవ పాదయాత్ర చేయనున్నారు. వలిగొండ టూ బీబీనగర్ 6కిలో మీటర్ల మేర మూసీ వెంట ఉన్న ప్రజల కష్టాలను తెలుసుకునేందుకు స్వయంగా పాదయాత్ర చేయనున్నారు. మూసీ పునరుజ్జీవం ప్రాజెక్ట్ ను తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ముందుకు తీసుకెళ్లనుంది. ఈ నేపథ్యంలో భువనగిరి కాంగ్రెస్ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పలు కీలక విషయాలు వెల్లడించారు. ఈ క్రమంలోనే గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.మూసీ ప్రక్షాళన చేస్తామని సీఎం కాకముందే చెప్పిన కేసీఆర్ అధికారంలో ఉన్న పదేళ్లు కాలయాపన

...మిగతా 2లో

### స్థానిక ఎన్నికల్లో

## చిచ్చుపెట్టేందుకే...తీన్మార్..

- ఆయనవన్నీ మాయ మాటలు
- మల్లన్న మాటలు నమ్మకండి..
- సొల్లు వాగుడు వాగుతున్నాడు..



**హైదరాబాద్, నవంబర్ 07:** ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి, ఆయన కేబినెట్లోని మంత్రులపై కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న విమర్శలు గుప్పించడంపై పార్టీలోని పలువురు నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఆ క్రమంలో పార్టీ అధిష్టానం ఆదేశిస్తే తీన్మార్ మల్లన్నను తన్నీ తరమడానికి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలంతా సిద్దంగా ఉన్నారని భువనగిరి యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు నిఖిల్ రెడ్డి స్పష్టం చేశారు.

...మిగతా 2లో

### మూడు రంగుల జెండా బట్టి సింగమోలే కదిలినాడు

## సింహాసనం గెలిచినాడు

### రేవంత్ రెడ్డికి ముందు, తర్వాత కాంగ్రెస్


రేవంత్ బర్త్ డే స్పెషల్

8











# మరణ శిక్షపై సీజేఐ ప్రశ్న

(మొదటి పేజీ తరువాయి)
అని సీజేఐ అడగ్గా.... అవును భారత్‌లో మరణ శిక్ష రాజ్యాంగబద్ధమైనది. అత్యంత ఘోరమైన నేరాల్లో సుప్రీం కోర్టు ఈ తీర్పును ఇస్తుంది.అరుదైన కేసులో దీనిని విధిస్తారు అని ఏఐ లాయర్ బదులిచ్చారు. ఆ సమాధానం ప్రధాన న్యాయమూర్తిని ఒప్పించింది.కళ్లజోడు, టై, కోటు ధరించిన అచ్చం న్యాయవాది రూపంలో ఉన్న ఆ ఏఐ లాయర్ వీక్షకులను ఆకట్టుకున్నారు.
యంత్రాలు- వాటికి అందజేసిన సమాచారాన్నీ, అనుభవాన్ని ఉపయోగించుకొని ఒక స్థాయి వరకు ఆలోచిస్తాయి. సమస్యలను పరిష్కరిస్తాయి. డీప్ లెర్నింగ్, నేచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్ అనే విధానాలను అందుకు ఉపయోగించుకుంటాయి. ఏఐ సాంకేతికతతోపాటు ఫలానా పని చేసే విధంగా కంప్యూటర్లకు శిక్షణ కూడా ఇవ్వవచ్చు. అందుకు కావలసిన డేటాను అందించడమే మన పని. ఆ డేటా ఎంత ఎక్కువ ఉంటే అంత కచ్చితమైన ఫలితం ఉంటుంది. కృత్రిమ మేధ సాయంతో యంత్రాలు ఇప్పుడు చదవగలవు, రాయగలవు, మాట్లాడగలవు...మనిషికి ప్రత్యామ్నాయంగా కూడా ఈ యంత్రాలు పని చేస్తున్నాయి.

# యాదాద్రిలో సీఎం పుట్టిన రోజు

(మొదటి పేజీ తరువాయి)
మూసీ పరివాహక ప్రాంతంలో 6కిలోమీటర్లు పాద యాత్ర చేయనున్నారు. ఈ కార్యక్రమంలో భాగం గానే భీమలింగం, ధర్మారెడ్డి కాల్వలను సంద ర్శించనున్నారు. అనంతరం మూసి పరివాహక ప్రాంత రైతులతో సమావేశం కానున్నారు. రైతుల యోగా క్షేమాలు అడిగి తెలుసుకోనున్నారు. రైతుల తో సమావేశం అనంతరం తిరిగి హైదరాబాద్ చేరుకోనున్నారు. ఈ కార్యక్రమ ఏర్పాట్లను ఎంపీ



చామల కిరణ్ కుమార్, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ పర్యవేక్షిస్తున్నారు.

# అసెంబ్లీ కార్యదర్శికి అర్హత లేదు..

(మొదటి పేజీ తరువాయి)
తొలుత కడియం శ్రీహరి తరపున న్యాయవాది మయూర్‌రెడ్డి వాదనలు వినిపించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల తరఫున న్యాయవాది గండ్ర మోహన్‌రావు వాదించారు. రీఠీఅయితే, అసలు ఈ అప్పీల్ దాఖలు చేసే అర్హత అసెంబ్లీ కార్యదర్శికి లేదని తెలుస్తుంది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పిటిషన్లను స్పీకర్ ముందు ఉంచాలని సింగిల్ జడ్జి చెప్పారు. ఆ తర్వాత స్పీకర్ సూచన మేరకు షెడ్యూలును రిజిస్ట్రీ ముందు ఉంచమన్నారు. స్పీకర్ ముందు ఉంచను అని చెప్పే అధికారం కార్యదర్శికి లేదని.. అతను ప్రభుత్వం నుంచి వేతనం పొందుతున్నారు.. కాబట్టి కోర్టు ఉత్తర్వులు పాటించాల్సిందేనని తేల్చి చెప్పారు.

**విచారణ వాయిదా..**
అధికారాలను ఎంజాయ్ చేస్తా.. విధులను మాత్రం నిర్వహించను అంటే సరికాదని హెచ్చరించారు. అసెంబ్లీ కార్యదర్శి అప్పీల్ మెయింటనబుల్ కాదని... కొట్టివేయాలని గండ్ర వాదనలు వినిపించారు. పార్టీ ఫిరాయించిన ఓ ఎమ్మెల్యే ఏకంగా ఎంపీగా పోటీ చేశారని అన్నారు. వాదనలు విన్న ధర్మాసనం తదుపరి విచారణను రేపటికి వాయిదా వేసింది.
కాగా, బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్లోకి వెళ్లిన ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలని కోరుతూ తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఎమ్మెల్యేలు బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరారని.. ఆ ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలని కోరుతూ కూకట్‌పల్లి ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ గౌడ్, హుజూరాబాద్‌శాసన సభ్యులు పాడి కౌశిక్‌రెడ్డిలు కొద్ది రోజుల క్రితం వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేవారు. స్పీకర్ కార్యాలయంలో పిటిషన్ ఇచ్చినా స్పీకర్ చర్యలు తీసుకోలేదని కోర్టుకు పిటిషనర్లు తెలిపారు.

## మెడికల్ సీట్ల అమ్మకం కేసులో
# మాజీ మంత్రి మల్లారెడ్డికి

- ఈడీ నోటీసులు
- గత జూన్‌లోనే కీలక పత్రాలు స్వాధీనం చేసుకున్న ఈడీ



**హైదరాబాద్, నవంబర్ 7, మనం న్యూస్:** ప్రైవేట్ మెడికల్ కాలేజీలు పీజీ సీట్లు అక్రమంగా విక్రయించుకున్నట్లు ఈడీకి ఫిర్యాదులందాయి.
పీజీ మెడికల్ కాలేజీ సీట్లు అక్రమంగా విక్రయిం చారనే అభియోగాలపై మాజీ మంత్రి సిహెచ్ మల్లారెడ్డికి ఈడీ అధికారులు గురువారం నోటీసులు జారీ చేశారు. దీనిపై ఈ రోజు జరిగే విచారణకు హాజరు కావాలని ఆయనకు జారీ చేసిన నోటీసుల్లో ఈడీ స్పష్టం చేసింది. దీంతో ఈడీ ఎదుట విచారణకు మల్లారెడ్డి మెడికల్ కాలేజీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సురేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈడీకి ఆయన వివరణ ఇచ్చినట్లు సమాచారం.
తెలంగాణలో పలు మెడికల్ కాలేజీల్లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ సీట్లు విక్రయించారంటూ ఆరోపణలు వెల్లువెత్తాయి. ఆ క్రమంలో ఈడీ రంగంలోకి దిగి గతేడాది జూన్‌లో మాజీ మంత్రి సీహెచ్ మల్లారెడ్డి నివాసం, మెడికల్ కాలేజీతోపాటు కార్యాలయాలపై ఈడీ సోదాలు నిర్వహించింది. పలు హార్డ్ డిస్కు, కీలక పత్రాలను స్వాధీనం చేసుకుంది.
అలాగే 12 మెడికల్ కాలేజీల్లో సైతం సోదాలు చేపట్టింది. ఈ సందర్భంగా కీలక డాక్యుమెంట్లు, పెన్‌డ్రైవ్‌లు, హార్డ్‌స్కలను సైతం ఈడీ స్వాధీనం చేసుకుంది. రాష్ట్రంలోని 10 ప్రైవేట్ మెడికల్ కాలేజీల్లోని 45 సీట్లను బ్లాక్ చేసి విక్రయించినట్లు.. ఈడీ తన సోదాల్లో గుర్తించింది.

# మూసీలో నిలబడండి

(మొదటి పేజీ తరువాయి)
చేశారని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి విమర్శలు గుప్పించారు. లక్షల కోట్ల అప్పులు చేసి కూలిపోయే ప్రాజెక్టులు కట్టారని నిప్పులు చెరిగారు. డిపిఆర్ కూడా మొదలు కానీ ప్రాజెక్టులో కమీషన్ల కోసమని జ్ఞానం లేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. నాడు ఎన్ జి టి మొట్టికాయలు వేస్తేనే నాలుగు ఎస్టీపీలు పెట్టారన్నారు. గంట సేపు మూసీలో నిలబడి కేసీఆర్, కేటీఆర్ ఒక గ్లాసు నీళ్లు తాగాలని సవాల్ విసిరారు. రేపు జరగనున్న సీఎం రేవంత్ రెడ్డి మూసీ పునరుజ్జీవ పాదయాత్రకు ప్రజలు స్వచ్ఛందంగా తరలి వస్తారని తెలిపారు.

**తప్పుడు ప్రచారం..**
ప్రతిపక్షాలకు వాస్తవాలు తెలిపేందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూసీకి వస్తున్నారని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు. గత ప్రభుత్వం ప్రతిపక్షాలను నిర్వీర్యం చేసి లక్షల కోట్ల అప్పులు చేసిందని మండిపడ్డారు. మూసి ప్రక్షాళన చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి చిత్తశుద్ధితో ముందుకు వెళుతున్నారని అన్నారు. ప్రతిపక్షాలు.. పది నెలల కాంగ్రెస్ పాలనను రెచ్చగొట్టేలా తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# మార్పుకు ఓటేసిన ఫలితం..

- తెలంగాణను వెంటాడుతోంది పాపం..
- కేసీఆర్ ఆనవాళ్లను చెరిపేసే ప్రయత్నం : కేటీఆర్
- రేవంత్‌రెడ్డిపై కేటీఆర్ ఫైర్



**హైదరాబాద్, నవంబర్ 7, మనం న్యూస్:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఎక్స్ వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఆనవాళ్లను చెరిపేసే ప్రయత్నం ఈ ప్రభుత్వం చేస్తోందని, విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతోందని మండిపడ్డారు. బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై కాంగ్రెస్ ప్రభుత్వం కక్షగట్టి గురుకుల, ఆశ్రమ పాఠశాల విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీద నిప్పులు చెరిగారు. వరుసగా ఫుడ్ పాయిజన్ ఘటనలు చోటు చేసుకుంటున్నా సర్కార్ పట్టించుకోవడం లేదని విద్యార్థుల అవస్థలు సీఎం రేవంత్ రెడ్డి కంటికి కనిపించడం లేదా అని కేటీఆర్ ప్రశ్నించారు. విద్యార్థుల అవస్థలు రేవంత్ రెడ్డి కంటికి కనిపించడం లేదా... నిమ్స్‌లో పేద పిల్లల హాహాకారాలు వినిపించడం లేదా....కనీసం సమీక్ష అయినా నిర్వహించారా... విద్యాశాఖను అంటిపెట్టుకొని 11 నెలల్లో మీరు పీకిందేమిటి.. ఫుడ్ పాయిజన్తో విద్యార్థులను అవస్థలకు గురి చేస్తిరి.. గురుకులాలకు తాళం పడేలా చేస్తిరి.. ప్రాథమిక పాఠశాలలకు శీతాకాలంలోనే ఒంటిపూట పెడితిరి.. కాంగ్రెస్ వచ్చింది.. సకల జనులను కన్నీళ్లు పెట్టిస్తోంది... మార్పుకు ఓటేసిన ఫలితం.. తెలంగాణను వెంటాడుతోంది పాపం.. కేసీఆర్ ఆనవాళ్లను చెరిపేసే ప్రయత్నం'' అంటూ కేటీఆర్ ఘాటుగా వ్యాఖ్యలు చేశారు.
''తడిగుడ్డతో గొంతు కోయడం అంటే ఏంటో అనుకున్నాం.. కొనుగోళ్లు లేక తడుస్తున్న ఈ ధాన్యం చూస్తుంటే తెలుస్తుంది.. కళ్లు కాయలు కాసేలా ఎదురుచూడడం అంటే ఏంటో అనుకున్నాం.. కల్లాల వద్ద 20 రోజులుగా రైతన్నలు పడుతున్న బాధలు చూస్తే తెలుస్తుంది.. మీసాలెందుకు రాలేదురా అంటే మేనత్త సాలు అని, గడ్డం ఎందుకు వచ్చిందిరా అంటే మేనమామ పోలిక అంటే ఏంటో అనుకున్నాం.. రుణమాఫీ, రైతుభరోసా, ఆడబిడ్డలకు కళ్యాణలక్ష్మి కింద రూ.లక్ష 116, తులం బంగారం అడిగితే కాంగ్రెస్ నేతలు చెబుతున్న సాకులు చూస్తుంటే అర్థం అవుతుందన్నారు. పది నెలల పాలనలో సీఎం, మంత్రుల 25కు పైగా ఢిల్లీ, 26కు పైగా విదేశీ పర్యటనలు చూస్తే అర్థం అవుతుంది.. పేనుకు పెత్తనం ఇస్తే తెల్లవార్లు కుట్టిందన్నట్టు .. హైడ్రా, మూసీ సుందరీకరణ పేరుతో పేదలపై ప్రభుత్వ ప్రతాపం చూస్తుంటే అర్థం అవుతుంది'' అంటూ కేటీఆర్ విమర్శలు చేశారు.

**ఈ ముగ్గురూ రాష్ట్రాన్ని దోచుకుంటున్నారు..**
సీఎం రేవంత్రెడ్డి, మేఘా అధినేత కృష్ణారెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.. ఈ ముగ్గురూ కలిసి రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని కేటీఆర్ ఆరోపించారు. ఆంధ్రా కంపెనీ, ఈస్ట్ ఇండియా అరాచక కంపెనీ అని గతంలో విమర్శించిన రేవంత్‌రెడ్డి .... ఇప్పుడు అదే మేఘా కంపెనీకి పలు కాంట్రాక్టులు ఎలా కట్టబెట్టారని ప్రశ్నించారు. దొంగలు, దొంగలు కలిసి ఊళ్లు పంచుకున్నట్లు రాష్ట్రంలోని ప్రాజెక్టులన్నింటినీ పొంగులేటికి చెందిన సంస్థ, మేఘా సంస్థకు కట్టబెడుతున్నారని విమర్శించారు.

### సీఎం రేవంత్ రెడ్డి ఆగమాగం..

**మూసీ ప్రాజెక్టు కోసం సీఎం రేవంత్ రెడ్డి ఆగమాగం అవుతున్నారని, ఇప్పటికిప్పుడు కాంట్రాక్టులు అప్పజెప్పి.. అక్రమంగా డబ్బులు రాబట్టాలని చూస్తున్నారన్నారు. కొడంగల్ ఎత్తిపోతల పథకానికి వెచ్చించనున్న రూ.4,350 కోట్లలో రేవంత్ రెడ్డి వాటా ఎంత.. ఢిల్లీ వాటా ఎంత.. అని నిలదీశారు. అమృత్ టెండర్లను సీఎం తన బావమరిదికి ఇచ్చిన విషయంలో కేంద్ర సంస్థలు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. తెలంగాణలో బీజేపీ, కాంగ్రెస్ కలిసి పని చేస్తున్నాయని, వాటి బాగోతాలను ఒక్కొక్కటిగా బయటపెడతానని అన్నారు. వాళ్లు, వీళ్లు జైలుకుపోతారని చెప్పడానికి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎవరు.. ఆయనేమైనా హోంమంత్రా.. పోలీస్ ఉన్నతాధికారా.. బాంబులు పేల్చడం కాదు.. ముందు ఆయనే జైలుకు పోవడానికి సిద్ధంగా ఉండాలని కేటీఆర్ అన్నారు.**

# స్థానిక ఎన్నికల్లో చిచ్చుపెట్టేందుకే...తీన్మార్..

(మొదటి పేజీ తరువాయి)
గురువారం హైదరాబాద్లో నిఖిల్ రెడ్డి మాట్లాడుతూ... తీన్మార్ మల్లన్న వ్యవహార శైలిపై త్వరలో పార్టీ అధిష్టానానికి ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఢిల్లీలో ఏం జరుగుతుందో తనకు అంతా తెలుసునంటూ సొల్లు వాగుడు వాగుతున్నాడని తీన్మార్ మల్లన్నపై మండిపడ్డారు. తనకు నేరుగా పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీతో సన్నిహిత సంబంధాలున్నాయంటూ ప్రచారం సైతం చేసుకుంటున్నాడన్నారు. తద్వారా రాహుల్ గాంధీ మన్ననలు పొందేందుకు ప్రయత్నిస్తున్నాడని చెప్పారు.తెలంగాణ కాంగ్రెస్ పార్టీలోని అగ్రనాయకులను ఏ మాత్రం లెక్క చేయకుండా తీన్మార్ మల్లన్న ప్రగల్భాలకు పోతున్నాడని ఆరోపించారు. ఈ నేపథ్యంలో తీన్మార్ మల్లన్న జాగ్రత్తగా ఉండాలంటూ నిఖిల్ రెడ్డి హెచ్చరించారు. పార్టీలోని సీనియర్లను సైతం వాడు వీడు అంటూ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సంభోదిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు.
ఈ నేపథ్యంలో తీన్మార్ మల్లన్నను నమ్మకండి అంటూ బీసీలకు సూచించారు. రోజుకు ఒక్క



దుకాణం పెట్టే తీన్మార్ మల్లన్న బీసీలను మభ్యపెట్టి కొత్త దుకాణం తెరిచాడంటూ ఎద్దేవా చేశారు. ఈ దుకాణాన్ని సైతం ఎత్తేస్తాడని వ్యంగ్యంగా అన్నారు. తీన్మార్ మల్లన్నతో తస్మాత్ జాగ్రత్త అంటూ బీసీలకు ఈ సందర్భంగా నిఖిల్ రెడ్డి హితవు పలికారు.నిన్న రెడ్డి జాగృతి నాయకులు తీన్మార్ మల్లన్న జాగ్రత్త అంటూ హెచ్చరించారని గుర్తు చేశారు. రెడ్డి కులాన్ని విమర్శించేటప్పుడు ఒళ్ళు దగ్గర పెట్టుకోవాలంటూ అతడికి సూచించారు. కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ ఆ పార్టీలోని రెడ్డి నేతలతోపాటు ముఖ్యమంత్రిని సైతం విమర్శించడం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. వారిపై నోరు జారడం, బూతులు తిట్టడం ఏమిటని తీన్మార్ మల్లన్న వైఖరిని ఆయన ఎండగట్టారు. కాంగ్రెస్ పార్టీలో నీకంటే ముందు దశాబ్దాలుగా ఉన్న బీసీ లీడర్లు ఎంత గౌరవంగా ఉన్నారో చూసి నేర్చుకోవాలంటూ తీన్మార్ మల్లన్నకు ఈ సందర్భంగా హితవు పలికారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో రెడ్డిలు, బీసీల మధ్య చిచ్చు పెట్టి.. వివాదం రాజయాలనే ఆలోచనలో తీన్మార్ మల్లన్న ఉన్నారని నిఖిల్ రెడ్డి ఆరోపించారు. అయితే పార్టీ ద్వారా పదవి అందుకున్న తీన్మార్ మల్లన్న ఈ తరహా వ్యాఖ్యలు చేయడంపై కాంగ్రెస్ పార్టీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అతడి వెనుక బీజేపీ నేత, కేంద్ర మంత్రి బండి సంజయ్ ఉన్నారని ఆరోపించారు.

## బాధితులకు ఆర్థిక సాయం చేసిన ఎమ్మెల్యే తెల్లం

**దుమ్ముగూడెం, నవంబర్ 7( మనం న్యూస్):** దుమ్ముగూడెం మండలం,పి.నారాయణరావుపేట గ్రామ పరిధిలోని నిరుపేద కుటుంబీకులు కూరం ప్రసాద్ ఇల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల పూర్తిగా కాలిపోయినది. అభాగ్యులగా మారిన తరుణంలో స్థానిక లయన్స్ క్లబ్ ప్రతినిధి భీమవరపు వెంక టరెడ్డి సహకారంతో స్థానిక మండల నాయకుల సమన్వయంతో భాదితులకు అవసరపడే ఇంటి సామాగ్రి, నిత్యవసర సరుకులు, ఆర్థికంగా కొంత నగదును ఏర్పాటు చేసి ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు కల్లూరి ఆదినారాయణ, పిలక వెంకటరెడ్డి కృష్ణ, సరియం సీతారాం, జాన్సన్ కూరం వెంకటేష్, ఊకే వీరభద్రం, అపక భద్రయ్య, కల్లూరి లక్ష్మీ నర్సు, ఇతర నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు నిర్మాణ పనులకు ఉప ముఖ్యమంత్రి భట్టి శంకుస్థాపన

**ఖమ్మం/చింతకాని, నవంబర్ 7(మనం న్యూస్):** రూ.8 కోట్ల 90 లక్షల వ్యయంతో చేపట్టిన బీ.టీ. రోడ్డు నిర్మాణ పనులకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు శంకుస్థాపన చేసారు. గురువారం ఉప ముఖ్యమంత్రి చింతకాని మండలంలో పర్యటించి సి.ఆర్.ఆర్. నిధులు అంచనా వ్యయం 5 కోట్ల 40 లక్షల నిధులతో చేపట్టిన నాగులవంచ తిర్లాపురం ఆర్ అండ్ బి రోడ్డు నుండి చింతకాని వయా తుమ్మలచెరువు బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, నాగులవంచ నుండి తిమ్మినేనిపాలెం తిర్లాపురం క్రాస్ రోడ్డు వరకు 3 కోట్ల 50 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన బి.టి. రోడ్డు పనులకు నాగులవంచ వద్ద శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, రోడ్డు నిర్మాణ పనులను నాణ్యతగా చేపట్టి, అగ్రిమెంట్ సమయం లోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



## ఉడుత ఊపులకు
# అదరంబెదరం



హైదరాబాద్, నవంబర్ 7, మనం న్యూస్: బీఆర్ఎస్ హయాంలో నిర్వహించిన ఫార్ములా వన్ రేసింగ్ వ్యవహారంలో ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో నాటి ఐటీ శాఖ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్కు ఉచ్చు బిగుస్తుందంటూ ఓ చర్చ అయితే వాడి వేడిగా నడుస్తుంది. ఈ నేపథ్యంలో గురువారం తెలంగాణ భవన్‌లో ఆ పార్టీ ఎమ్మెల్యేల మీడియా సమావేశంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ.. తాను జైలుకు వెళ్లడానికి సిద్ధంగా ఉన్నానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. తనను జైల్లో పెట్టి సీఎం రేవంత్ రెడ్డి పైశాచికానందం పొందుతానంటే అందుకు రెడీగా ఉన్నానని ఆయన తెలిపారు. రెండు మూడు నెలల్లో జైల్లో ఉంటే ఏమవుతుందని ఈ సందర్భంగా కేటీఆర్ ప్రశ్నించారు. మంచిగా యోగా చేసుకుని బయటకు వస్తానన్నారు.
అనంతరం తాను ప్రజా సమస్యలపై పాదయాత్ర చేసేందుకు సిద్ధమవుతానని పేర్కొన్నారు. తనకు న్యూస్ పేపర్ల నోటీసులే వస్తున్నాయని వ్యంగ్యంగా పేర్కొన్నారు. పరోక్షంగా ఆంధ్రజ్యోతిలో వచ్చిన ఒక వార్తను ఈ సందర్భంగా కేటీఆర్ ప్రస్తావించారు. ఏసీబీ నుంచి తనకు ఎలాంటి నోటీసు రాలేదన్నారు.సీఎం రేవంత్ ఉడుత ఊపులకు భయపడేది లేదని కేటీఆర్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీని ఖతం చేయాలని బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కుట్రలు పన్నుతున్నాయని ఆరోపించారు. తనపై విచారణకు గవర్నర్ అనుమతి ఇస్తే.. ఆయన విచక్షణకు వదిలేస్తానన్నారు. రాజ్ భవన్ వేదికగా బీజేపీ, కాంగ్రెస్ ములాఖత్ బయట పడిందని మండిపడ్డారు.
2003లో భారత్లో ఫార్ములా వన్ రేసింగ్ నిర్వహించాలని నాటి ఏపీ సీఎం చంద్రబాబు ఆశించారన్నారు. దేశంలో ఫార్ములా వన్ రేసింగ్ నిర్వహించేందుకు ఆయన చొరవ తీసుకున్నారని కేటీఆర్ గుర్తు చేశారు. ఫార్ములా వన్ రేసింగ్‌కు అనేక దేశాలు సైతం పోటీ పడ్డతాయని కేటీఆర్ వివరించారు. ఫార్ములా వన్ రేసింగ్ దేశంలో తొలిసారి 1946లో జరిగిందని ఈ సందర్భంగా కేటీఆర్ గుర్తు చేశారు.
ఫార్ములా వన్ రేసింగ్కి అనేక దేశాలు సైతం పోటీ పడ్డతాయని కేటీఆర్ వివరించారు. కామన్వెల్త్ క్రీడలంటే.. కాంగ్రెస్ పార్టీ చేసిన కుంభకోణం గుర్తుకు వస్తుందన్నారు. కామన్వెల్త్ క్రీడల కోసం ఒరిజినల్ కాస్ట్ కంటే 100 రెట్లకు పైగా కాంగ్రెస్ పార్టీ ఖర్చు చేసిందని ఈ సందర్భంగా ఆయన వివరించారు.

## ప్రపంచ రికార్డు సృష్టించిన శ్రీ చైతన్య

శేరిలింగంపల్లి, నవంబర్ 07 (మనం న్యూస్): 20 రాష్ట్రాలలో120 బ్రాంచులనుండి వంద మంది విద్యార్థులు కలిసి ఒకటి నుండి ఆరు వందల గణిత సూత్రాలను అప్పజెప్పి అబ్బురపరిచారు. ప్రైమరీ ప్రీ ప్రైమరీ విద్యార్థులు భారత విద్యారంగంలో శ్రీ చైతన్య అంటేనే ఒక సంచలనం ఇప్పటికే మూడు ప్రపంచ రికార్డులు సృష్టించి విజయకేతనాన్ని ఎగరవేసిన తాజాగా జరిగిన గురువారం మరో ప్రపంచ రికార్డును సృష్టించింది, నల్లగండ్ల బ్రాంచ్ కు చెందిన మెమరిక్స్ విభాగానికి చెందిన ప్రైమరీ ప్రీ ప్రైమరీ విద్యార్థులు రెండున్నర సంవత్సరాల నుండి పది సంవత్సరాల లోపు విద్యార్థులు ఆరు వందల గణిత సూత్రాలను అవలీలగా చెప్పి సూపర్ హైట్రిక్ వరల్ రికార్డ్ సృష్టించి విజయకేతనం ఎగురవేశారు. నల్లగండ్ల బ్రాంచ్ కు చెందిన ప్రిన్సిపల్ వాణి ఈ విజయానికి ప్రోత్సహించిన సహకరించిన శ్రీ చైతన్య సిఓఏ పుష్పవల్లి, ఏజీఎం శివరామకృష్ణ, ఆర్ఐ అనితా, అకాడమీ కోఆర్డినేటర్ అన్నపూర్ణ, నల్లగండ్ల ప్రైమరీ ఇంచార్జ్ అమలా, ప్రాథమిక విభాగానికి చెందిన ఉపాధ్యాయులకు, తల్లి తండ్రులకు అభినందనలు తెలిపారు.

# రైతులకు ఇబ్బందులు రావొద్దు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



మల్హర్,నవంబర్ 07 (మనం న్యూస్) : రైతులకు ఏ విధమైన ఇబ్బంది రాకుండా చివరి గింజ వరకు కొనుగోలు చేయాలని రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. గురువారం ఆయన మండలం లోనికొండంపల్లి గ్రామంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సన్న రకం ధాన్యం క్రింద ఏ రకం ధాన్యాన్ని పరిగణిస్తున్నామనే అంశంపై రైతులకు స్పష్టంగా తెలిసేలా విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచనలు ఇచ్చారు. దొడ్డు రకం, సన్న రకం తేడాను స్పష్టంగా తెలియజేసేలా కొనుగోలు కేంద్రాల ఇంచార్జిలు, క్షేత్రస్థాయి సిబ్బంది అవగాహన కలిగి ఉండాలని అన్నారు. జిల్లాలో ఉన్న మిల్లుల నుంచి బ్యాంకు గ్యారంటీ సమర్పిస్తామని అండర్ టేకింగ్ అఫిడవిట్ తీసుకొని ధాన్యం కేటాయింపులు చేయాలని తెలిపారు. రైస్ మిల్లర్లు తాలు పేరుతో రైతులకు కోతలు పెట్టవద్దని పేర్కొన్నారు.సన్న రకం దాన్యంపై ప్రభుత్వం ప్రకటించిన 500 రూపాయల బోనస్ అర్హులైన ప్రతి రైతుకు అందాలని అన్నారు. జిల్లా సరిహద్దులో పటిష్ఠ పర్యవేక్షణ చేయాలని ఇతర రాష్ట్రాల నుంచి ధాన్యం మన జిల్లాకు రాకుండా పటిష్ఠ చర్యలు తీసుకోవాలనిఅన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి రైతులకు సకాలంలో చెల్లింపులు చేయాలని తెలిపారు. ధాన్యం రవాణాకు కేటాయించిన వాహనాలు ఇతర పనులకువినియోగించకుండా స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ అయితా ప్రకాష్ రెడ్డి, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, డిఎస్వో శ్రీనాథ్, డిఎం కనక శేఖర్, డీసీవో వాలియా నాయక్, విద్యుత్ శాఖ ఎస్ ఈ మల్చూర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## బాలుడు కుటుంబ సభ్యులను అన్ని విధాలుగా ఆదుకుంటాం

- ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



రంగారెడ్డి,నవంబర్ 07(మనం న్యూస్): రెండు రోజుల క్రితం హయత్ నగర్ ప్రభుత్వ పాఠశాల నందు గేటు మీద పడి అజయ్ అనే బాలుడు మృతి చెందిన విషయం తెలిసిందే. వారి కుటుంబ సభ్యులను అన్ని విధాలుగా ఆదుకుంటామని ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. గురువారము హయత్ నగర్ డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు చెన్నగొని శ్రీధర్ గౌడ్, బాధిత కుటుంబసభ్యులతో ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ని కలిశారు .వెంటనే సుధీర్ రెడ్డి ఏం.ఈ.ఓ., డి.ఈ.ఓ.కి ఫోన్లో మాట్లాడి సత్వరమే బాధిత కుటుంబసభ్యులకు చెక్కు మంజూరు చేయాలని కోరారు.అధికారులు మాట్లాడుతూ రెండు రోజుల్లో బాధితులకు చెక్కు ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు.అలాగే బాధితులు డబల్ బెడ్ రూమ్ ఇవ్వాలని సుధీర్ రెడ్డి ని కోరడం జరిగింది.వారు మాట్లాడుతూ విషయం కలెక్టర్ దృష్టికి తీసుకొనివెళ్తాము అని తెలిపారు.ఈ కార్యక్రమంలో బాలుడి తల్లిదండ్రులు చందు,సరోజ,ముదిరాజ్ కాలనీ యువజన అధ్యక్షుడు మధు,యువజన నాయకులు లక్ష్మణ్,ఇంద్ర కరణ్ రెడ్డి,రాజు,గోపి, కాలనీవాసులు పాల్గొన్నారు.

## మా దుకాణ సముదాయాలు మాకు కావాలి



రంగారెడ్డి,నవంబర్ 07(మనం న్యూస్) : తండ్రి ముగ్గురు కూతుర్లకు రాసిచ్చిన మూడు వ్యాపార సముదాయాలను కొట్టేయడానికి అన్నదమ్ములు కుట్రలు చేసి దాడికి పాల్పడడంతో పాటు నిర్మాణాలను కూల్చివేశారు. ఈ సంఘటన చైతన్యపురి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. మా తండ్రిగారి ద్వారా సంక్రమించిన మా ఆస్తి మాకు కావాలంటూ ముగ్గురు ఆడపిల్లలు రాధిక, ధనలక్ష్మి, రాధ ఈ సందర్భంగా గురువారం స్థలం వద్ద రిజిస్ట్రేషన్ పేపర్లతో ఆందోళనకు దిగారు. నీరాటి రాజలింగంకు ఇద్దరు కొడుకులు, ముగ్గురు కూతుర్లు. చైతన్యపురి జాతీయ రహదారి పక్కన సర్వేనెంబర్ 96, 109,110,111లో ఇంటి నెంబరు 2-126లో 1174 గజాల స్థలంలో ఆడపిల్లలకు 72 గజాల స్థలంలో ఉన్న మూడు వ్యాపార సముదాయాలను 1995లో తండ్రి రాజలింగం గిఫ్ట్ డిడ్ చేశారు. అప్పటినుంచి ఆ మూడు వ్యాపార సముదాయాల ద్వారా వస్తున్న అద్దెలతో ఆడపిల్లలు జీవనం సాగిస్తున్నారు. కాగా ఇటీవల తప్పుడు పత్రాలు సృష్టించిన ఇద్దరు అన్నదమ్ములు నీరటీ రాజు, శ్రీనివాస్ 1174 స్థలం మొత్తంలో భావన నిర్మాణానికి అనుమతులు తీసుకున్నారు. మాకు తండ్రి ఇచ్చిన మూడు వ్యాపార సముదాయాలను కూల్చివేసి నిర్మాణాలు జరపడంలో భాగంగా మా మూడు వ్యాపార సముదాయాలను కూల్చివేశారు. ఈ విషయమై తాము అడ్డుకునే ప్రయత్నం చేస్తే మాపై దాడికి పాల్పడ్డారు. మూడు వ్యాపార సముదాయాలలో అద్దెకు ఉన్న వారిపై కూడా దాడి చేసి కులం పేరుతో దూషించడం జరిగింది. ఈ విషయమై తాము పోలీసులను ఆశ్రయించగా రాజు, శ్రీనివాసులపై వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు అయ్యాయి. అయినప్పటికీ వారు అధికారులను అడ్డుపెట్టుకొని తమ కార్యకలాపాలను కొనసాగిస్తున్నారు. మాకు కేటాయించిన మూడు వ్యాపార సముదాయాల లో ఉన్న 76 గజాల స్థలాన్ని మాకు చెందే విధంగా పోలీసులు టౌన్ ప్లానింగ్ అధికారులు ఇతరులకు లిఖితపూర్వక ఫిర్యాదు కూడా చేయడం జరిగింది. ఈ విషయమై మాకు న్యాయం చేయాలని బి. రాధిక, ధనలక్ష్మి, రాధలు వేడుకుంటున్నారు.ఆస్తి స్వాదీనం చేసుకున్న వారిపై పోలీసు కేసులు నమోదు చేశారు.

## తెలంగాణలో కులగణన ఆదర్శం



- చిలుక ఉపేందర్ రెడ్డి

రంగారెడ్డి,నవంబర్ 07(మనం న్యూస్) : తెలంగాణలో జరుగుతున్న కులగనన దేశానికి ఆదర్శమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులుచిలుక ఉపేందర్ రెడ్డి అన్నారు.మహేశ్వరం నియోజకవర్గం ఆర్కే పురం డివిజన్ పరిధిలోని వాసవి కాలనీ లో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని చేస్తున్న బి సి కుల గణన ఇంటింటి కుటుంబ సర్వేను సరూర్ నగర్ సర్కిల్ ఉప కమిషనర్ సుజాత ఆధ్వర్యంలో చేపట్టారు. వాసవి కాలనీలో కుటుంబ సమగ్ర వివరాలను సేకరించారు, అందులో భాగంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి ఇంటికి విచ్చేసి వివరాలను సేకరించారు.ఈ సందర్భంగా ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ బీసీల కుల గణన ఆర్థిక, అసమానతలు వివక్షను రూపు మాపడానికే, తెలంగాణ కులగణన భారత దేశానికే రోల్ మోడల్ గా నిలుస్తుందన్నారు. కులగణన అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి ఉపకరణంలా నిలుస్తుంది. అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి, రాజకీయాల్లో ఎలా ముందుకు వెళ్ళాలో దిక్సూచి అవుతుంది, భవిష్యత్ తరాలు ఎలా ముందుకెళ్లాలి, పరిపాలన ఎలా ఉండాలి అనేదానికి ఒక నమూనా లాగా ఈ సర్వే ఉపయోగపడుతుందన్నారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

శేరిలింగంపల్లి, నవంబర్ 07, (మనం న్యూస్): ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా మంజూరు అయిన రూ. 24,60,000 చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని పలువురు వైద్య చికిత్స నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొనగా 60 మంది లబ్ధిదారులకు మంజూరైన ఇరవై నాలుగు లక్షల అరవై వేల రూపాయల ఆర్థిక సహాయా చెక్కులను బాధిత కుటుంబాలకి అందచేసారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం అని ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని, ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని, అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని, అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు , అభాగ్యులకు అండగా సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సంజీవ రెడ్డి, అక్తర్, శ్రీనివాస్, పోతుల రాజేందర్, కాశినాథ్ యాదవ్, ఎండి ఇబ్రహీం, అష్రాఫ్, అనిల్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ పంతులు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహేశ్వరంలో కరెంట్ కొరత లేకుండా చూడాలి

- విద్యుత్ అధికారులతో కే ఎల్ ఆర్



రంగారెడ్డి,నవంబర్ 07(మనం న్యూస్) మహేశ్వరం నియోజకవర్గంలో విద్యుత్ సమస్య లేకుండా చూడాలని అధికారులను మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్న లక్ష్మిరెడ్డి కోరారు. తుక్కుగూడ కేఎల్ఆర్ కార్యాలయంలో ఎస్ఈ, డీఈ, ఏడీ సహా ఏఈలు మర్యాదపూర్వకంగా లక్ష్మిరెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా కిచ్చెన్న మాట్లాడుతూ ట్రాన్స్ఫార్మర్ల కొరత, విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలన్నారు. అవసరమైన కరెంటు సామగ్రి కోసం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో మాట్లాడి అన్ని ఏర్పాట్లు చేస్తానని కేఎల్ఆర్ హామీ ఇచ్చారు. భవిష్యత్ (20 ఏళ్ల పాటు) విద్యుత్ అవసరాలకు దృష్టిలో పెట్టుకుని అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ అధికారులతోపాటు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## బీసీ కులగణనను వ్యతిరేకించే పార్టీలు బీసీ ద్రోహులే



- జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం

రంగారెడ్డి,నవంబర్ 07(మనం న్యూస్): తెలంగాణలో ప్రారంభమైన సమగ్ర కులగనన సర్వేలో అన్ని రాజకీయ పార్టీలు భాగస్వామ్యం కావాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం పిలుపునిచ్చారు.గురువారం హైదరాబాదు లోని కాచిగూడ లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మొదటిసారి తెలంగాణ రాష్ట్రంలో చారిత్రాత్మకంగా సమగ్ర కుల గణన జరుగుతున్న దృష్ట్యా,కాంగ్రెస్ పార్టీ వలె బిజెపి టిఆర్ఎస్ పార్టీలు కూడా స్పష్టమైన వైఖరి ప్రకటించాల్సిన అవసరం ఉందన్నారు.కులగణకు బేషరతుగా మద్దతు ప్రకటించి రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి సమావేశాలు ఏర్పాటు చేసి కులగణనలో ఆయా పార్టీల భాగ స్వామ్యం కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కులగణన జిఓ విడుదలై సమగ్ర కులగలను సర్వే ప్రారంభమైన కూడా నేటి వరకు బిజెపి, బి ఆర్ ఎస్ పార్టీల అధ్యక్షులు కేసీఆర్, కిషన్ రెడ్డిలు కులగణన పై మాట్లాడకుండా ఎన్ని రోజులు మౌనం వహి స్తారని, కులగనణకు అనుకూలమా? వ్యతిరేకమా? ఏదో ఒకటి తమ విధాన నిర్ణయాన్ని ఆయా పార్టీలు ఎందుకు ప్రకటించడం లేదని ఆయన ప్రశ్నించారు. బీసీ కులగననకు వ్యతిరేకమైన పార్టీ లను బీసీ ద్రోహులుగా ప్రకటించి వారిని రాజకీయ సమాధి చేయడానికి బీసీ లు సిద్ధంగా ఉన్నారని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు చౌటుపల్లి సురేష్ మురళి కృష్ణ, పండరినాథ్, సూర్యనారాయణ, జానయ్య మరియు పలువురు బీసీ నాయకులు పాల్గొన్నారు.

# ఇంటి పట్టాలు ఇచ్చినా పేదలకు డబుల్ బెడ్రూమ్ ఇండ్లు ఇవ్వాలి



మహబూబ్ నగర్ బ్యూరో, 07నవంబర్, (మనం న్యూస్ ): పట్టాలు ఇచ్చిన లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాల ని,ఇంటి స్థలాల పట్టా సర్టిఫికెట్లు తీసుకొని డబల్ బెడ్ రూమ్ ఇవ్వకపోవడం అమానుషం అని టి ఎఫ్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ ఎం ఖలీల్ డిమాండ్ చేశారు.గురువారం మహబూబ్నగర్ పట్టణంలోని టి ఎఫ్ టి యు జిల్లా కార్యాలయంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లు రాని బాధితుల సమావేశం టి ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు పి విజయకుమార్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో టి ఎఫ్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ఎం ఖలీల్ పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే నంబరు 523 లో 2002 నుండి ప్రజలు అలుపెరగని పోరాటాలు నిర్వహించారన్నారు. పేద ప్రజలు అరెస్టు చేయబడి సంవత్సరాల తరబడి కేసులలో తిరిగారన్నారు . వారి పోరాట ఫలితంగా నాటి కాంగ్రెస్ ప్రభుత్వము అనేకమందికి ఇంటి స్థల పట్టా సర్టిఫికెట్లను మంజూరు చేసింది. దశలవారీగా అనేకసార్లు విచారణలు జరిపి అర్హులకే పట్టా సర్టిఫికెట్లు ఇవ్వటం జరిగిందని ఆయన తెలిపారు. ఆ విధంగా అనేక వ్యయ ప్రయాసాల కోర్చి పేద ప్రజలు సాధించుకున్న పట్టా సర్టిఫికెట్లను డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని ఆశ చూపి 2018లో మహబూబ్నగర్ అర్బన్ మండల తహసిల్దార్ కార్యాలయం వారు నాటి కలెక్టర్ రోనాల్ రోస్ ఆదేశాలు ఉన్నాయని పట్టా సర్టిఫికెట్లను స్వాధీనపరుచుకున్నారు. కలెక్టరు, తాసిల్దార్ మాటలు నమ్మి తమకు ప్రభుత్వం ఇచ్చిన ఇంటి స్థల పట్టా సర్టిఫికెట్లను ప్రభుత్వానికి ఇచ్చివేశారు. ఆ విధంగా పట్టా సర్టిఫికెట్ సమర్పించిన వందలాది మందిలో 885 మందిని డబల్ బెడ్ రూమ్ ఇల్లు పొందుటకు అర్హులని తేల్చారు. వారి జాబితాను రూపొందించారు. డబల్ బెడ్ రూమ్ మంజూరు చేయటంలో జాబితాలో ఉన్నవారికి ప్రాధాన్య ఇవ్వాల్సి ఉండగా గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో వీరికి ఇవ్వకుండా తీవ్ర అన్యాయాన్ని గురి చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు . బిఆర్ఎస్ పార్టీ నాయకులు,నాటి మంత్రివర్యులు, రెవెన్యూ అధికారులు కుమ్మక్కై తమ సొంత ఆస్తి పత్రాలు పంచినట్టు డబల్ బెడ్ రూమ్ లను అనర్హులకు ఇచ్చారని వారు విమర్శించారు. గత ప్రభుత్వాన్ని వీటిపై విచారణ జరిపి అర్హులకు డబల్ బెడ్ రూమ్ ఇవ్వాలని ప్రజలు ఎన్నిసార్లు విన్నపాలు చేసిన పెడచెవిన పెట్టి నియంతల్లాగ వ్యవహరించారని వారు విమర్శించారు. గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రతిపక్ష,, విపక్ష, వామపక్ష పార్టీలలోని కొందరు నాయకులకు డబల్ బెడ్ రూమ్ లో ఇచ్చి ప్రజల పక్షం వహించకుండా జాగ్రత్త పడ్డారని వారు ఆవేదన వెలిబుచ్చారు. దీని మూలంగా అరువులకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు రాకపోవడమే కాకుండా ఇతర రాష్ట్రాలకు చెందిన వారికి , ఇతర జిల్లాలకు చెందిన వారికి , ఇతర నియోజకవర్గాల చెందిన వారికి, ప్రభుత్వ ఉద్యోగులకు, సొంత ఇల్లు, వ్యవసాయ పొలాలు ఉన్నవారికి డబల్ బెడ్రూం ఇండ్లు కట్టబెట్టారని వారు తెలిపారు. సమాచార హక్కు చట్ట ప్రకారం డబల్ బెడ్ రూమ్ ఇండ్ల వివరాలు అడుగుతే మహబూబ్నగర్ అర్బన్ మండల తాసిల్దార్ కార్యాలయం వారు ఎలాంటి సమాచారం ఇవ్వడం లేదని తెలిపారు.గఈ కార్యక్రమంలో టి ఎఫ్ టి యు జిల్లా నాయకులు జలాల్ పాషా, సామాజికవేత్త అబ్దుల్ అజీజ్, నాయకులు జైపాల్,కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు. వందలాదిమంది డబల్ బెడ్ రూమ్ బాధితులు సభలో పాల్గొని భవిష్యత్ కార్యాచరణను రూపొందించారు.



## ఏసీబికి వలలో అవినీతి తిమింగలం

- లాంచం తీసుకుంటూ దొరికిన డీఈవో

మహబూబ్ నగర్ బ్యూరో, 07నవంబర్, (మనం న్యూస్): మహబూబ్ నగర్ డిఈఓ రవీందర్ ఓఉపాధ్యాయురాలు నుంచి 50 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబి అధికారులు పట్టుకున్నారు. గురువారం ఉదయం శ్రీనివాస్ కాలనీలో డి ఈ ఓ రవీందర్ ఇంట్లో రెడ్ హ్యాండెడ్ గా ఏసీపీ అధికారులకు పట్టుకోవడం తో జిల్లా, రాష్ట్ర విద్యాశాఖ లో ఈ ఘటన కలకలం సృష్టించింది. ఇద్దరు ఉపాధ్యాయురాల ప్రమోషన్ విషయం లో రచ్చ మొదలైంది. ఎలాంటి అర్హత లేని ఒక్కరికి మాత్రమే ప్రమోషన్ ఇచ్చిన డి ఈ ఓ రవీందర్ బండారం బహిరంగమైంది.కానీ అవకాశం ఉండి ప్రమోషన్ రాని ఉపాధ్యాయరాలు ఏసిబి అధికారులను ఆశ్రయించి డి ఈఓ ను పట్టించడంలో కిలక పాత్ర ఉన్నట్లు తెలిసింది. ఈ డి ఈ ఓ రవీందర్ పై అనేక ఆరోపణలు ఉపాధ్యాయ సంఘాలు, విద్యార్థి సంఘాల నాయకులు అనేక సార్లు జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేశారు. ఏది ఏమైనా నేటికీ అవినీతి చేప ఏసీబి అధికారులు పట్టుకోవడం జిల్లా లోని వివిధ విద్యార్థి సంఘాల నాయకులు, హర్షం వక్తం చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ విద్యాలయం లో అవినీతి పెరిగిపోయిందని విద్యా శాఖ పై జిల్లా కలెక్టర్ పూర్తి స్థాయిలో అన్ని విధాలుగా విచారణ చేయాలనీ విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

## లోక్ అదాలత్‌లో తెలంగాణ టాప్

- జాతీయ స్థాయిలో మొదటి ర్యాంక్
- కేసుల పరిష్కారంలో రికార్డు బ్రేక్




హైదరాబాద్, నవంబర్ 7(మనంన్యూస్): 99.90, 98.94, 98.88.. ఇవి పదవ తరగతో, ఇంటర్ ఫలితాలో కాదు... జాతీయ లోక్ అదాలత్ లో కేసుల పరిష్కారంలో తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ సాధించిన రికార్డు. వరుసగా రెండో, మూడో జాతీయ అదాలత్ లో దేశవ్యాప్తంగా కేసుల పరిష్కారంలో నంబర్ వన్ గా నిలుస్తుంది. తెలంగాణ కన్నా పెద్ద రాష్ట్రాలున్న ప్రతి యేటా రికార్డ్ స్థాయిలో కేసులలో పరిష్కరిస్తూ మన్నలను పొందుతుంది. కక్షిదారులకు పరిహారం చెల్లింపులోనూ అగ్రగామిగా నిలుస్తుంది. ప్రజలకు ఉచిత న్యాయం సత్వర న్యాయమే ధ్యేయంగా పనిచేస్తుంది. న్యాయస్థానాలకు. ప్రత్యామ్నాయ పరిష్కార వేదికగా ఎదుగుతుంది భవిష్యత్తులో నూటికి నూరు శాతం కేసుల పరిష్కారమే కాకుండా గ్రామీణ ప్రజల వద్దకు చేరుకునేందుకు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ప్యాట్రన్ చీఫ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ ఆరాదే, తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ చైర్మన్. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుజయ్ పాల్ నేతృత్వంలో వేగంగా అడుగులు వేస్తుంది. రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఏటా నాలుగు సార్లు జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తారు. ఈ ఏడాది సుప్రీంకోర్టు న్యాయమూర్తి, జాతీయ న్యాయ సేవాధికార సంస్థ (నల్సా) ఎగ్జిక్యూటివ్ చైర్మన్ జస్టిస్ సంజీవ్ ఖన్నా ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్ లు నిర్వహించారు న్యాయపరమైన భారాన్ని సమర్థవంతంగా తగ్గించి, కక్షిదారులకు సత్వర న్యాయం అందజేయడమే లోక్ అదాలత్ ల లక్ష్యం ఇందులో ప్రీ లిటిగేషన్ (ఇంకా కోర్టులో కేసు వేయనివి), పెండింగ్ లో ఉన్న సివిల్ మరియు రాజీ తగబడిన క్రిమినల్ కేసుటను కూడా పరిష్కరిస్తారు. వాజ్యాలను సామరస్య పూర్వకంగా పరిష్కరించుకోవడానికి లోక్ అదాలత్ ఓ చక్కని వేదిక, కోర్టులలో నమోదు కాని కేసులు, క్రిమినల్ కాంపౌండబుల్ నేరాలు, ట్రాఫిక్ చాలన్లు, రెవెన్యూ కేసులు, బ్యాంక్ రికవల్ కేసులు, మోటార్ ప్రమాద కేసులు, చెక్ బౌన్స్ కేసులు సహా కోరుల ముందు పెండింగులో ఉన్న కేసులు, కార్మిక వివాదాలు, వివాహ వివాదాలు, (విడాకుల కేసులు మినహా) భూసేకరణ కేసులు, వినియోగదారుల విషయాలను పరిష్కరిస్తుంది.

## సమగ్ర కుటుంబ సర్వేకు ప్రతి ఒక్కరు సహకరించాలి

- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ, నవంబర్ 7 (మనం బ్యూరో): సమగ్ర కుటుంబ సర్వే కు ప్రతి ఒక్కరూ సహకరించాలని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. గురువారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) రోహిత్ సింగ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మీడియా సమావేశం లో ₹జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే)ను చేపట్టిందన్నారు. ఈ సర్వే ప్రక్రియలో భాగంగా జిల్లాల్లో ఈ నెల 6 నుంచి 8వ తేదీ వరకు ఇంటింటి జాబితా రూపొందిస్తున్నామన్నారు.

ఈ నెల 9 నుంచి సమగ్ర ఇంటింటి సర్వే నమోదు ప్రక్రియ ప్రారంభమవుతుందని, 18వ తేదీ వరకు కొనసాగుతుందన్నారు.జిల్లాలో ఈ సర్వేకు నోడల్ అధికారిగా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, పర్యవేక్షణ అధికారిగా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ లు వ్యవహరిస్తారన్నారు. ఈ సర్వే పట్ల జిల్లా యంత్రాంగం ఎంతగానో శ్రమిస్తోందన్నారు. ఈ సర్వే ప్రక్రియ పారదర్శకంగా చేపట్టాలని, అందుకోసం మూడంచెల పర్యవేక్షణ టీమ్ లను నియమించినట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా ప్రతి 150 కుటుంబాలకు ఒక ఎన్యూమరేటర్, పది మంది ఎన్యూమరేటర్ లకు ఒక సూపర్వైజర్, అలాగే మండల ప్రత్యేక అధికారులను జిల్లా స్థాయి నోడల్ అధికారులు పర్యవేక్షిస్తారని తెలిపారు. అదే విధంగా జిల్లాలో పది శాతం రిజర్వ్ తో 1156 ఎన్యూమరేటర్ లు, 116 సూపర్వైజర్ లు, 12 మంది మండల ప్రత్యేక అధికారులు, మున్సిపాలిటీ లో మొత్తం 30 వార్డులకు ఐదుగురు ప్రత్యేక అధికారులను కేటాయించామని వివరించారు. ప్రతి ఇంటికి స్టికర్ లు తప్పనిసరిగా అతికిస్తామన్నారు. ఎన్యూమరేటర్ లకు, సూపర్వైజర్ లకు శిక్షణ ఇచ్చామని, బుధవారం 65,064 కుటుంబాలను సర్వే చేసి సమాచారం సేకరించామన్నారు. ఇందులో భాగంగా పార్ట్-1 లో కుటుంబ యజమానికి సంబంధించిన కులం, మొబైల్ నంబర్, విద్య, ఉపాధి, కులవృత్తులు, ఆదాయం, పన్ను, భూములు, బ్యాంకు ఖాతాలు, విద్య, ఉపాధిలో పొందిన రిజర్వేషన్, పొందిన పథకాలు, రాజకీయ నేపథ్యం, వలసలు ఇలా వివరాలు సేకరిస్తామని అన్నారు. పార్ట్-2 లో కుటుంబ వివరాలకు సంబంధించిన పొందిన రుణాలు, వ్యాపారాలు, నివాసం, స్థిర, చరాస్తి, తదితర వివరాలను సేకరిస్తామని, జిల్లా ప్రజలందరూ రేషన్, ఆధార్, ధరణి, పొలిటికల్ కు సంబంధించిన పత్రాలను మాత్రమే చూస్తామని, ఎటువంటి ప్రలోభాలకు గురికావొద్దని, ప్రజల వివరాలన్నీ గోప్యంగా ఉంచుతామని, స్వేచ్ఛగా తమ వివరాలను తెలపాలని కోరారు. అదే విధంగా ప్రజల్లో అపోహలను తొలగించి, చైతన్యపరచాలని, తమకు సహకరించాలని పాత్రికేయులకు విజ్ఞప్తి చేశారు. ఎక్కడైనా ఏదైనా సమస్య తలెత్తితే తమ దృష్టికి వెంటనే తీసుకురావాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసంబంధాల అధికారి పల్లవి, అదనపు పౌరసంబంధాల అధికారి శ్రీనివాస్ రావు, పాత్రికేయులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో దేశానికే తెలంగాణ రోల్ మోడల్



- కాంగ్రెస్ కు ప్రజలంతా అండగా ఉండాలి
- సీఎం రేవంత్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు
- వెలిచాల రాజేందర్ రావు

**కరీంనగర్ టౌన్, నవంబర్ 7(మనం న్యూస్)** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో తెలంగాణ రాష్ట్రం దేశానికి అన్నిరంగాల్లో రోల్ మోడల్ గా నిలుస్తున్నదని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు.రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్య మంత్రి నిరంతరం పట్టుదలతో కృషి చేస్తున్నారని చెప్పారు.గురువారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పాలకులు అప్పుల కుప్పగా మార్చిన తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని విధాలా అభివృద్ధి, సంక్షేమంలో పరుగులు పెట్టిస్తున్న ఘనత రేవంత్ రెడ్డి కే దక్కుతుందని తెలిపారు. ప్రజా సంక్షేమంతో పాటు రైతుల అభ్యున్నతికి పెద్దపీట వేస్తున్నారని పేర్కొన్నారు.హైదరాబాద్ నగరాన్ని ప్రపంచంలోనే అత్యుత్తమ నగరంగా తీర్చిదిద్దేందుకు ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కంకణం కట్టుకొని ముందుకు సాగుతున్నారని తెలిపారు . ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వెలిచాల రాజేందర్ రావు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

# రాజకీయ రుగ్మతలకు చికిత్స చేసేందుకు వస్తున్నా



ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ బిఎస్ రావు

**కరీంనగర్ టౌన్, నవంబర్7(మనంన్యూస్):** ఇప్పటి వరకు మనుషులకు వచ్చే జబ్బులను నయం చేసేందుకు కృషి చేశాను. . అయితే డాక్టర్ గా కేవలం నేను ఓ మనిషిలోని రోగాన్ని మాత్రమే నయం చేయగలగుతున్నాను. ప్రస్తుత సమాజంలో అనేక రుగ్మతలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వాటిని తనవంతుగా రాజకీయంలోకి వచ్చి చికిత్స చేయాలనుకుంటున్నాను.. అందుకే రానున్న ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీలో నిలిచేందుకు ముందుకు వస్తున్నాను. రాజకీయం అంటే డబ్బులున్న వారిదే కాదని.. మేధావులు, కవులు, సమాజ హితం కోరేవారు రాజకీయ చదరంగంలోకి వస్తేనే ప్రజలకు మేలు చేయగలమని చెబుతున్న ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ బి ఎస్ రావు 'మనం'కు చెప్పిన ప్రత్యేక విషయాలు.

నిరుద్యోగ నిర్మూలనకు తీసుకునే చర్యలు ఏమిటి..?

భారతదేశంలో పేదరికం తరువాత అతిపెద్ద సమస్య నిరుద్యోగం.. ప్రపంచం లో ఏ దేశంలో లేని విధంగా మన దేశంలో మానవ వనరులు ఉన్నాయి. వాటిని ప్రభుత్వాలు సక్రమంగా వినియోగించుకో వడంలో పూర్తిగా విఫలం అవుతున్నాయి. ని రుద్యోగుల కోసం ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేయాల్సిన అవసరం ఉంది. దానికి అనుగుణంగా విద్యా వ్యవస్థలో సమూలమైన మార్పులు చేయాలి. ఏ ఉద్యోగానికి ఏ కో ర్సు చేయాలనే విషయాన్ని విద్యార్థులకు చెబుతూ వారికి ప్రత్యేక శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేయాలి. స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలలో శిక్షణ ఇస్తే కొం త మేరకు నిరుద్యోగాన్ని తగ్గించే అవకాశం ఉంది.

**రాజకీయాలపై అభిప్రాయం...**

ప్రస్తుత రాజకీయాలను పలువురు నాయకులే భ్రష్టుపట్టించారు.. రాజకీయాలు అంటే డబ్బు ఉన్న వారికే సొంతం అనేలా మారింది. పెట్టుబడిదారులు రాజకీయాల్లో కి ప్రవేశించడంతోనే అవినీతి, అక్రమాలు పెరిగిపోతున్నాయి. ఓటర్లను సైతం వేలు వురు డబ్బులు ఇచ్చి, మద్యం తాగించి ఓట్లు వేయించుకుని చట్ట సభల్లోకి ప్రవేశిస్తు న్నారు. దీంతో మేధావులు, కవులు, సామాజిక బాధ్యత గల వారు ఎవరూ కూడా రాజకీయాల్లో రావడం లేదు. అలాగే ఓటర్లు సైతం ప్రశ్నించే తత్వాన్ని కోల్పోతున్నారు. ప్రజలకు సైతం పని చేయని పాలకులను అధికారం నుంచి దించే హక్కు కల్పించాల్సిన అవశ్యత ఎంతైనా ఉంది.

**మేధావులు రాజకీయాల్లోకి రావాలి...**

మేధావులు రాజకీయాల్లోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. వారి మౌనం దేశ దానికే నష్టం వాటిల్లనుంది. ఇకనైనా మౌనం వీడి ప్రజా క్షేత్రంలోకి రావాల్సిన అవసర 0 ఎంతైనా ఉంది. అయితే ప్రస్తుతం కొన్ని పెట్టుబడిదారి పార్టీలు మేధావులు రాజకీయాల్లోకి వచ్చినప్పటికీ వారిని ఏ విధంగా తొక్కివేయాలనే కుట్రలు ఎక్కువగా జరు గుతున్నాయి.

**మీరు ఎమ్మెల్సీగా పోటీ చేసేందుకు కారణం..?**

దేశంలో పేదరికం తరువాత నిరుద్యోగమే ఎక్కువగా ఉంది. ఎమ్మెల్సీగా తాను గెలు పొందితే నిరుద్యోగ నిర్మూలన చేసేందుకు కృషి చేస్తా. ఉమ్మడి నాలుగు జిల్లాల్లో ఎనిమిది స్మార్ట్ సిటీలను తయారు చేసేందుకు ప్రయత్నం చేస్తాను. స్మార్ట్‌సిటీ కోసం వభుత్వం 10 శాతం నిధులు కేటాయిస్తే మరో 90శాతం నిధులు ఇతర చోట్ల నుం చే వచ్చే అవకాశం ఉంది. అలాగే ఉమ్మడి నాలుగు జిల్లాల్లో జిల్లాకో ఐటీ కళాశాల, స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం, అభివృద్ధి వికేంద్రీకరణ చేయడం తో మండలంలో సుమారుగా 2వేల ఉద్యోగాలు ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో కల్పించేందుకు కృషిచేస్తాను.విద్యార్థులకు సాంకేతిక విద్యలో నైపుణ్యత పెంచడం, కుటీర పరిశ్రమల ఏర్పాటు వంటి వాటిని ప్రోత్సహించడం ద్వారా నిరుద్యోగ నిర్మూలకు పాటువడుతాను. మ న దేశంలో 10 కోట్ల ఉద్యోగాలు ఉన్నప్పటికీ వాటికి సరిపడ వరిజ్ఞానం కల్పించద ంలో పాలకులు విఫలమవుతున్నారు.

**వైద్య రంగంపై...**

మన దేశంలో విద్య, వైద్యానికే ఎక్కువగా ఖర్చు చేస్తున్నారు. అయితే ప్రభుత్వాలు మండల, గ్రామ స్థాయి నుంచే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేసి నాణ్యమైన వైద్యం అందిస్తే వలువురు ప్రైవేటు ఆస్పత్రులకు వెళ్లి ఆర్థికంగా ఇబ్బందులు పడే అవక శం తగ్గిపోతుంది. అందుకని గ్రామ స్థాయిలో వైద్యం అందించేందుకు కృషి ఎక్కు వగా జరుగాల్సిన అవసరం ఎక్కువగా ఉంది.

**పట్టబద్రులకు మీరు ఇచ్చే సందేశం ఏమిటి?**

పెట్టుబడిదారులు రాజకీయాల్లో కి ప్రవేశించడంతోనే అవినీతి, అక్రమాలు పెరిగిపోతు న్నాయి. మంచి వ్యక్తిని చూసి డబ్బు,మద్యానికి లొంగకుండా ప్రజాస్వామ్యయుతంగాసమస్యల కోసం పోరాడే నాయకున్ని ఎన్నుకోండి.

## హోంగార్డ్స్ కుటుంబ సభ్యులకు ఆర్థిక చేయూత...



**గోదావరిఖని,నవంబర్ 7(మనం న్యూస్)** రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో విధులు నిర్వహిస్తూ ఆరోగ్య సమస్యలతో చనిపోయిన హోం గార్డ్స్ కుటుంబ సభ్యులకు గురువారం ఆర్థిక సాయం అందించారు.ఆరోగ్య సమస్యలతో మృతి చెందిన బి శ్యామ్ కుమార్, బి వెంకటేశం,కె నగేష్,ఎం ఏ ఫెరోజ్ ఖాన్ లకు తెలంగాణ రాష్ట్ర హోం గార్డ్స్ సంక్షేమ నిధి నుండి ఒక్కొక్కరికి 15 వేల రూపాయల చొప్పున మంజూరైన చెక్ లను రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ తన కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ రాజు, ఏ ఆర్ ఏ సి పి ప్రతాప్, హోంగార్డ్స్ ఆర్ ఐ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# బాలికల భద్రతకు భరోసా..

- బాలికల అభివృద్ధికై గర్ల్ చైల్డ్ ఎంపవర్మెంట్ క్లబ్స్
- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్



**రాజన్న సిరిసిల్ల, నవంబర్ 07(మనం న్యూస్)** సమాజంలో బాలికలు ఎదుర్కొంటున్న వేధింపులు, లైంగిక దాడులు, బాల్యవివాహాలు, లింగ వివక్ష, ఆరోగ్య సమస్యలు వంటి వాటిని ధైర్యంగా ఎదుర్కొనేలా సిద్ధపర్చడమే లక్ష్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేస్తున్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులతో బాలికా సాధికారిత కమిటీలను ఏర్పాటు చేస్తున్నారు. విద్యాశాఖ, పోలీస్శాఖ, సమన్వయంతో ఈ క్లబ్ పనిచేయనున్నదని, బాలికల సమగ్ర అభివృద్ధికి దోహదపడేలా గర్ల్ చైల్ ఎంపవర్మెంట్ క్లబ్స్ ఏర్పాటు చేసి వారికి అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సంబంధిత అధికారులను ఆదేశించారు గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో గర్ల్ చైల్ ఎంపవర్మెంట్ క్లబ్స్ ఏర్పాటు పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ 2024-25 సంవత్సరంలో రాజన్న సిరిసిల్ల జిల్లాలోని 100 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గర్ల్ చైల్ ఎంపవర్మెంట్ క్లబ్స్ ఏర్పాటు చేయాలని అన్నారు.ప్రతి పాఠశాలలో హెడ్ మాస్టర్ చైర్ పర్సన్ గా, గర్ల్ చైల్ ఫ్రెండ్లీ టీచర్ కన్వీనర్ గా, ప్రతి తరగతి నుంచి యాక్టివ్ గా ఉండే ఇద్దరు గరల్స్ , మహిళా పోలీస్ కానిస్టేబుల్/ షీ టీం సభ్యులతో గర్ల్ చైల్డ్ ఎంపవర్మెంట్ క్లబ్స్ ఏర్పాటు చేయాలని, హై స్కూల్స్ జూనియర్ కళాశాలలో డిగ్రీ కళాశాలలో ఇటువంటి క్లబ్స్ ఏర్పాటు జరగాలని ఆయన తెలిపారు. విద్యా సంస్థల్లోని మహిళలు తమ సమస్యల పై ఫిర్యాదు చేసేందుకు జిల్లా వెబ్ పోర్టల్ లో లింక్ ఏర్పాటు చేయాలని తెలిపారు, అలాగే పాఠశాల స్థాయిలో నెలకు ఒకసారి ప్రత్యేక సెషన్స్ నిర్వహించి గుడ్ టచ్, బాడ్ టచ్, ఈవ్-టీజింగ్, స్టాకింగ్, వాయిలెన్స్, చైల్ అబ్యూస్ ,బాల్య వివాహాలు వంటి సమస్యల పై ఫిర్యాదుల నమోదు వాటి పరిష్కారం, ఆర్థిక అక్షరాస్యత, మహిళల రక్షణకు ఉన్న చట్టాలపై అవగాహన, పాఠశాల బాలికలకు సంపూర్ణ అవగాహన కలిగించాలని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బాలికలు మహిళల కోసం చేపట్టిన భేటీ బచావో బేటి పడావో వంటి కార్యక్రమాలు, అనేమియా నివారణ కోసం తీసుకోవాల్సిన చర్యలు,వివిధ అంశాల పట్ల విస్తృతంగా అవగాహన కల్పించాలని అన్నారు. అంతేకాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే వివిధ రకాల స్కాలర్షిప్స్, ప్రతిభ పురస్కారాలు వంటి అంశాలపై అవగాహన కల్పిస్తూ తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో సెక్రటరీ లీగల్ సర్వీసెస్ అథారిటీ/ సీనియర్ సివిల్ జడ్జి రాధిక జైస్వాల్, డి.డబ్ల్యు.ఓ లక్ష్మీరాజం డి.ఎం.హెచ్.ఓ.వసంతరావు, పోలీస్ ,విద్యా శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# మరమ్మత్తులకు నోచుకోని కొత్తపల్లి రోడ్డు

- గుంతలమయంతో వాహన దారుల ఇబ్బందులు

**గంభీరావుపేట నవంబర్ 7 (మనం న్యూస్)** గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామం రోడ్డు గుంతల మయంగా మారడంతో వాహనదారులు తీవ్రంగా ఇబ్బందులు పాలవుతున్నారు. కొత్తపల్లి ఎల్లమ్మ టెంపుల్ నుండి దుబ్బాక మండలం శిలాజి నగర్ గ్రామంవరకు రోడ్డు పూర్తిగా గుంతల మయంగా మారిందని, వెళ్లే ప్రధాన రహదారి ఏదైతే ఉందో ప్రతిరోజు వందలాది వాహనాలు ఈ రహదారి వెంబడే దుబ్బాక కు ప్రయాణిస్తుంటారు ఈ రోడ్డు డ్యామేజ్ వల్ల సాయంత్రం వేళలో ఎవరైనా కొత్తవారు ఈ రోడ్డు వెంబడి వెళ్లాలంటే సాయంత్రం వేళలో దగ్గరికి వచ్చేదాకా గుంతలు ఏర్పడకపోవడం వల్ల తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. ఇప్పటివరకు కూడా ఈ రోడ్ల భవనాల శాఖ అధికారులు ఈ రోడ్డు మరమ్మతులు చేపట్టకపోవడం వల్ల ప్రయాణికులు ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని ప్రయాణం చేయవలసిన పరిస్థితి దాపురించింది. ఇప్పటివరకు కొత్తపల్లి గ్రామస్తులు పలుమార్లు నిరసన చేసిన అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదు అని కేటీఆర్ మంత్రిగా ఉన్నప్పుడు ఎలక్షన్ టైం లో డబుల్ రోడ్డు మంజూరు చేయించి ఆగమాగం శిలాఫలకం ప్రారంభొ చేశాడని, ఎలక్షన్ అయిపోయిన తర్వాత మాజీ మంత్రి ఎమ్మెల్యే కేటీఆర్ ఇప్పటివరకు కొత్తపెల్లి వచ్చి పట్టించుకున్న పాపాన పోలేడు అని గ్రామస్తులుఇప్పటికైనా రోడ్ల భవనాల శాఖ అధికారులు ఈ రోడ్డు మీద దృష్టి సారించి మరమ్మత్తులు చేపట్టాలని కొత్తపల్లి గ్రామ నాయకులు ప్రజలు కోరుతున్నారు.

## టిడిపి కరీంనగర్ పార్లమెంట్ ఆడ్ హాక్ కమిటీ సభ్యునిగా మోతె రాజిరెడ్డి..



**సిరిసిల్ల టౌన్ నవంబర్ 07(మనం న్యూస్)** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు 2024-2026 లో నియమించిన కరీంనగర్ పార్లమెంట్ ఆడ్ హాక్ కమిటీలో టి,ఎన్,ఎస్,ఎఫ్ కరీంనగర్ పార్లమెంట్ మాజీ అధ్యక్షులు మోతె రాజిరెడ్డిని పార్లమెంట్ ఆడ్ హాక్ కమిటీ సభ్యునిగా నియమించారు..ఈ సందర్భంగా మోతె రాజిరెడ్డి మాట్లాడుతూ తనని నియమించినందుకు జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలుపుతూ అలాగే తన నియామకానికి సహకరించిన పార్లమెంట్ కన్వీనర్ వంచ శ్రీనివాస్ రెడ్డిని కృతజ్ఞతలు తెలిపారు..తనకి ఇచ్చిన బాధ్యతని సరిగా నిర్వర్తించి నియోజకవర్గంలో అధిక సంఖ్యలో సభ్యత్వాలు చేపించి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

# మెగా కంపెనీకి పాలు పోసి పెంచిన ఆ పాపం మీదే..

- కేటీఆర్ కు కౌంటర్ ఇచ్చిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశి



**మంచిర్యాల, నవంబర్ 7 (మనం న్యూస్)** మెగా కంపెనీకి పాలు పోసి పెంచిన పాపం మీది, టిఆర్ఎస్ పార్టీ దే నని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ గురువారం అన్నారు. కేటీఆర్ కు కౌంటర్ ఇస్తూ ఎంపీ కృష్ణ తన ట్విట్టర్లో పలు విషయాలపై పోస్ట్ పెట్టారు. మెగా కంపెనిని బ్లాక్ లిస్టులో పెట్టాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేయడాన్ని స్వాగతిస్తున్నట్లు తెలిపారు. ఆయన తండ్రి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు. ఆయన మంత్రి హోదాలో ఉన్న ప్రభుత్వంలోనే మెగా కంపెనీకి సుంకిసాల ప్రాజెక్టును కట్టబెట్టి విషయం కేటీఆర్ గుర్తుచేసి ఉంటే బాగుండేదని అన్నారు. పగిలిపోయిన మిషన్ భగీరథ పైపుల నుంచి కుంగిపోయిన కాళేశ్వరం దాకా మెగా కంపెనీని పాలు పోసి పెంచిన పాపంలో తన ఇంటికి ఎన్ని చేరాయో కూడా కేటీఆర్ లెక్క చెప్తే ప్రజలకు వాస్తవాలు తెలుస్తాయని, తెలిసేవని ఆయన ఎద్దేవా చేశారు. పదేళ్లలో మెగా కంపెనీ నిర్వాహకాలు ఎన్నో బయటపడిన, మీడియాలో కథనాలు వచ్చిన ఎందుకు బ్లాక్ లిస్టు చేయలేదో ఆ కంపెనీని కాపాడినందుకు ఇంకెన్ని కాంట్రాక్టులు ఇచ్చినందుకు ఎంత ముట్టిందో వివరాలతో మరో సారి పత్రిక విలేకరుల సమావేశం పెట్టి తెలపాలని ఆయన డిమాండ్ చేశారు. 11 నెలల కాంగ్రెస్ ప్రభుత్వం మీద మీరు చేస్తున్న ఆరోపణలు పది ఎండలలో మీ దోపిడీ లెక్కల అనుభవాన్ని బయటపెడుతున్నట్లుగా ప్రజలకు అర్థం అయిపోయిందని అన్నారు. వాస్తవాలు రాస్తున్నందుకు తమ పత్రికను గతంలో బ్యాన్ చేసినట్టు తానే ప్రకటించిన విషయాన్ని కేటీఆర్ అలవాటుగా మర్చిపోయారని అన్నారు.

# ఇంటింటి సర్వేను పగడ్బందీగా నిర్వహించాలి



- అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్
- సిరిసిల్ల జిల్లాలో లక్షా 90 వేల 626 ఇండ్లు గుర్తింపు

**రాజన్న సిరిసిల్ల, నవంబర్ 07 (మనంన్యూస్)** జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ సంబంధిత అధికారులకు సూచించారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ పై మాస్టర్ ట్రైనర్లకు, సంబంధిత అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ పాల్గొన్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణను మాస్టర్ ట్రైనర్లకు, సూపర్వైజర్ లు, మండల ప్రత్యేక అధికారులు, సంబంధిత అధికారులకు జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజల సామాజిక, ఆర్థిక , విద్య, ఉపాధి రాజకీయ , కుల సర్వే చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో సమగ్ర సర్వేలో భాగంగా 100% హౌస్ లిస్టింగ్ కార్యక్రమం పూర్తి చేసుకున్నామని తెలిపారు.రాజన్న సిరిసిల్ల జిల్లాలో మొత్తం1లక్షా 90 వేల 626 ఇండ్లు , 1468 ఎన్యుమరేషన్ బ్లాక్ లలో ఉన్నాయని గుర్తించామని, ప్రతి 150 ఇండ్ల సర్వేకు ఒక ఎన్యుమరేటర్ చొప్పున కొంతమంది రిజర్వ్ సిబ్బందితో కలిపి మొత్తం1488 ఎన్యుమరేటర్లు,160 మంది సూపర్వైజర్లను నియమించామని అన్నారు. అలాగే ఈ కార్యక్రమం నేడు గురువారం, శుక్రవారం పూర్తి చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. నవంబర్ 9 నుంచి ప్రతి ఎన్యుమరేటర్ తనకు కేటాయించిన ఈబి బ్లాగ్ లోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ నిర్దేశించిన ఫార్మాట్ ప్రకారం వివరాలు పక్కాగా సేకరించాలని అదనపు కలెక్టర్ సూచించారు.15 రోజుల వ్యవధిలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పూర్తి చేయాలని అన్నారు.సర్వే సమయంలో ప్రజలు కుటుంబ సభ్యుల ఆధార్ కార్డు, రేషన్ కార్డ్ , పాస్ పుస్తకాలు అందుబాటులో ఉంచుకోవాలనిఅదనపు కలెక్టర్ తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో సి.పి.ఓ. శ్రీనివాస చారి మండల ప్రత్యేక అధికారులు డి.ఎల్.ఎం.టి లు, సూపర్వైజర్లు ఎంపీడీవోలు తాసిల్దార్లు సంబంధించిన తదితరులు పాల్గొన్నారు.

# కొడుకు డబ్బులు ఇవ్వలేదని తల్లిని కిడ్నాప్ చేసిన కాంట్రాక్టర్ అనుచరులు



**వేములవాడ అర్బన్,నవంబర్7( మనం న్యూస్)** వేములవాడ అర్బన్ మండలం కోడి ముంజ గ్రామంలో బుధవారం వేకువజామున అమానవీయ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ ఘటన రాజన్న సిరిసిల్లలో తీవ్ర కలకలం రేపుతుంది.వివరాల్లోకి వెళ్తే.. వేములవాడ అర్బన్ మండలం కోడి ముంజ గ్రామానికి చెందిన పల్లపు శ్రీనివాస్ అనే వ్యక్తి మహారాష్ట్రలో మేస్త్రి పనిగా చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఇదే క్రమంలో మహారాష్ట్రకు చెందిన లాలు దేవకర్ అనే వ్యక్తి కర్ణాటకలో చెరుకు తోటలను కోసే పనులను కాంట్రాక్ట్ తీసుకున్నారు. చెరుకు తోటలను కోయడం కోసం కూలీలు అవసరం ఉండగా పల్లపు శ్రీనివాస్ ను లాలూ దేవాకర్ సంప్రదించగా లాలూ దివాకర్ కు సంబంధించి కర్ణాటకలోని చెరుకు తోటలను కొట్టడానికి కావలసిన కూలీల కోసం చత్తీస్గఢ్ కు చెందిన కూలీలతో పల్లపు శ్రీనివాస్ ఒప్పందం కుదుర్చుకున్నాడు. దీనికి మధ్య వర్తిత్వంగా పల్లపు శ్రీనివాస్ వ్యవహరించాడు. ఇందుకోసం లాలూ దేవాకర్3.80 లక్షల రూపాయలను కూలీలకు చెల్లించారు. కూలీలు డబ్బులు తీసుకొని పనులకు రాకపోవడంతో లాలు దేవకర్ కు పల్లపు శ్రీనివాస్ కు మధ్య వివాదం చోటుచేసుకుంది. తన డబ్బులు తిరిగి చెల్లించాలని లాలు దేవకర్, పల్లపు శ్రీనివాస్ పై ఒత్తిడి చేశాడు. ఇట్టి డబ్బులు విషయమై పలుమార్లు సంప్రదింపులు జరిగాయి. ఈ క్రమంలో లాలుదేవకర్ మరి కొంతమంది తన అనుచరులతో వేములవాడ అర్బన్ మండలం కోడి ముంజ ఆర్ అండ్ ఆర్ కాలనీలోని పల్లపు శ్రీనివాస్ ఇంటికి బుధవారం వేకువజామున వచ్చి పల్లపు శ్రీనివాస్ అట్టి సమయానికి ఇంట్లో లేకపోవడంతో అతని తల్లి పల్లపు బీమాబాయిని బలవంతంగా కారులోకి ఎక్కించి కిడ్నాప్ కు పాల్పడ్డారు. లాలు దివాకర్ వెళ్తూ, వెళ్తూ,మా డబ్బులు చెల్లించి మీ తల్లిని తీసుకెళ్లాలంటూ పల్లపు శ్రీనివాస్ భార్యకు చెప్పి వారు వెళ్ళిపోయారు.బాధిత కుటుంబ సభ్యులు వేములవాడ అర్బన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేపట్టారు.



## ప్రమాద భీమా చెక్కును అందజేసిన మంత్రి పొన్నం

**హుస్నాబాద్,నవంబర్ 7,(మనం న్యూస్):** గాయత్రి కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు హుస్నాబాద్ శాఖ ఖాతాదారుడు బోయిని అజయ్ కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామానికి చెందిన అతను ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందగా..గాయత్రి నిర్భయ సేవింగ్ ఖాతా పై గల ప్రమాదబీమా సౌకర్యం ద్వారా బాధితుడి తల్లి బోయిని అనసూర్యకు రూ.1 లక్ష చెక్కును మంత్రి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర రవాణా, బీ.సీ.సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ చేతుల మీదుగా అందజేసారు. ఈ కార్యక్రమంలో గాయత్రి బ్యాంకు హుస్నాబాద్ మేనేజర్ నారోజు రామకృష్ణ, బ్యాంక్ సిబ్బంది, తదితరులున్నారు.



## మత్స్యకారులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

### మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్

**మెదక్, నవంబర్ 7(మనం న్యూస్):** మత్స్యకారుల కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ ఆశయమని స్థానిక శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. గురువారం రాయిన్ పల్లి ప్రాజెక్ట్ లో వంద శాతం రాయితీ పై చేప పిల్లల విడుదల కార్యక్రమం మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రోహిత్ రావు మాట్లాడుతూ మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఒక లక్ష 13 వేల 672 చేప పిల్లలను 1 లక్ష 80 వేల ఖర్చుతో చేప పిల్లలను విడుదల చేసినట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారులకు అండగా ఉంటుందని, మత్స్యకారు లకు 5 లక్షల ప్రమాద బీమా చేశామని రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 66 లక్షల చేప పిల్లలను దాదాపు 82 చెరువులల్లో ఉచితంగా విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలోజిల్లా ఫిషర్ మెన్ కో ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు మానేగాళ్ళ రాంకిష్టయ్య,డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ఫిషరీష్ హనుమంతరావు జిల్లా మత్స్యాశాఖ అధికారి మల్లేశం, ఎమ్మార్వో లక్ష్మణ్ బాబు, అరి లక్ష్మణ్, మత్స్యాశాఖ సిబ్బంది సంతోష్, భరత్, డేవిడ్ మల్లేష్ జయరాం, యాదగిరి, వాజీద్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ స్పెషల్ డ్రైవ్

**హైదరాబాద్, నవంబర్ 7(మనంన్యూస్):** ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ స్పెషల్ డ్రైవ్ చేపట్టింది. ఈ నెల నుంచి వచ్చే జనవరి నెల వరకు ఈ స్పెషల్ డ్రైవ్ కొనసాగనుంది. ఆయా వ్యాపార, వాణిజ్య సంస్థల నుంచి బకాయిలను రాబట్టి ఉద్యోగులకు న్యాయం చేసేందుకు ఈ స్పెషల్ డ్రైవ్ చేపట్టినట్లు ఈపీఎఫ్ ఉన్నతాధికారులు పేర్కొంటున్నారు. ఇటీవల నిర్వహించిన స్పెషల్ డ్రైవ్‌లో ఒక ప్రైవేటు సంస్థ డైరెక్టర్‌ను అరెస్టు చేసినట్లు అధికారులు తెలిపారు. తల్వార్ మొబైల్స్ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ డైరెక్టర్ బీ. శ్రీనివాస్‌ను అరెస్టు చేసినట్లు ఈపీఎఫ్ అధికారులు నేడు ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో హుండాయి డీలర్‌గా వ్యవహరించిన బి. శ్రీనివాస్ ఉద్యోగులకు సంబంధించిన ప్రావిడెంట్ ఫండ్ 1.23కోట్లు పెండింగ్‌లో ఉన్నట్లు పేర్కొన్నారు. శ్రీనివాస్‌తో పాటు ఆ సంస్థ మరో డైరెక్టర్ సలర్ తల్వార్‌కు కూడా అరెస్టు వారెంట్ జారీ చేసినట్లు ప్రకటనలో వివరించారు. ఉద్యోగుల భవిష్య నిధికి సంబంధించిన పెండింగ్ డబ్బులను ఆయా సంస్థలు వెంటనే చెల్లించాలని లేని పక్షంలో కఠిన చర్యలు తప్పవని ఉన్నతాధికారులు పేర్కొంటున్నారు.

# ఆర్టీసీ ఉద్యోగులు, టీచర్లు... బదిలీల కోసం రావద్దు

**కుల గణన సర్వే దేశానికి దిక్సూచి • ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లు**



- ప్రజల సమక్షంలోనే లబ్ధిదారుల ఎంపిక
- హుస్నాబాద్‌కు త్వరలోనే సీఎం రేవంత్
- అన్ని కులాలకు రూ.45 లక్షల కేటాయింపు
- రాష్ట్ర రవాణా, బీ.సీ.సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్




**హుస్నాబాద్,నవంబర్ 7, (మనం న్యూస్):** ఆర్టీసీ డిపార్ట్‌మెంట్ ఉద్యోగులు, టీచర్లు..బదిలీల కోసం తన వద్దకు రావద్దు అని నేనేం చేయలేను నన్ను క్షమించండి అంటూ రాష్ట్ర రవాణా, బీ.సీ.సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ హాట్ కామెంట్స్ చేసారు. పట్టణ కేంద్రంలోని 3, 4, 5, 18 వార్డుల్లో వార్డుకి రూ.50 లక్షల చొప్పున రూ.2 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరితో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ గురువారం శంకుస్థాపన చేసారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశాల్లో మంత్రి పొన్నం మాట్లాడుతూ హుస్నాబాద్ మున్సిపాలిటీలో 20 మున్సిపల్ వార్డుల్లో రూ.50 లక్షల చొప్పున ప్రతి వార్డులో పనులు చేపట్టం జరిగిందన్నారు. రీడింగ్ రూమ్స్ పేరుతో అన్ని కులాలకు రూ.45 లక్షల చొప్పున 10 కేటాయించడం జరిగిందన్నారు. అభివృద్ధి నిరంతర ప్రక్రియ అని ఏదైనా ఉంటే సూచనలు చేయాలన్నారు. హుస్నాబాద్‌లో వర్షాలకు నీరు రాకుండా డ్రైనేజీ సిస్టం ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. హుస్నాబాద్ ప్రాంత ప్రజలకు చిరస్థాయిగా గుర్తుండేలా చర్యలు కార్యక్రమాలు చేపడుతున్నాం అన్నారు. వరిధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాలు ఇప్పటికే ప్రారంభించుకున్నాం అని గుర్తు చేసారు. ఇండస్ట్రీయల్ కారిడర్ ఏర్పాటు చేయడానికి ఇండస్ట్రీయల్ ఎం.డీ.తో కలిసి చౌటపల్లిలో స్థల పరిశీలన చేయడం జరిగిందన్నారు. హుస్నాబాద్ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి గౌరవాన్ని పెంచుతా అన్నారు. తెలంగాణ ఒక రోల్‌మోడల్‌గా దేశానికి దిక్సూచిలాగా కుల గణన సర్వే జరుగుతుందన్నారు. రాజకీయంగా ఎలాంటి ఇబ్బంది పెట్టాలని చూసిన ఎలాంటి అందోళన అవసరం లేదన్నారు. మీరు సమాచారం ఇస్తే అధికారులు రాసుకుంటారు అన్నారు. మనకి ఆనారోగ్యం వస్తే ఎలా చెకప్ చేసుకుంటామో ఎక్స్‌రే తీసుకుంటే ఎలా ఉంటుందో ఈ సర్వే కూడా సమాజంలో ఉన్న రుగ్మతలు తేడాలు తెలుసుకోవడానికి ఉపయోగపడుతుందన్నారు. శంకుస్థాపన చేసిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. 2006 లో రేషన్ షాపులు 8 ఉంటే 2024 లో కూడా 8 ఉండటం దురదృష్టకరం అన్నారు. ఎంత జనాభాకి ఎన్ని రేషన్ షాపులు ఉండాలని ఆర్డీవో వివరాలు సేకరించి హుస్నాబాద్ పట్టణంలో కొత్త రేషన్ షాపులు కేటాయించాలన్నారు. బుడగ జంగాల కాలనీకి అవసరమైన రోడ్లు మంజూరీ చేస్తామన్నారు. పేదల తల్లి ఇందిరమ్మ విగ్రహన్ని బుడగ జంగాల కాలనీలో పెట్టుకుని ఈ చౌరస్తాను మరింత అభివృద్ధి చేసుకుందాం అన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరయ్యాయి అన్నారు. త్వరలోనే లబ్ధిదారుల ఎంపిక ప్రజల మధ్యనే జరుగుతుందన్నారు. అన్ని కులాలతో సమానంగా బుడగ జంగాల కమ్యూనిటీ హాల్‌కు రూ.45 లక్షలు ఇస్తాం అన్నారు. ఆ కమ్యూనిటీ హాల్‌కు ఇందిరమ్మ కమిటీ హాల్ అని పెట్టుకుందాం అన్నారు. మీ అందరి ఆశీర్వాదంతో విజయం సాధించా.. భవిష్యత్తులో మీకు ఏ సమస్య ఉన్న అండగా ఉంటా అని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రామ్మూర్తి, మున్సిపల్ కమీషనర్ మల్లికార్జున్ గౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ అయిలేని అనితారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చిత్తారి పద్మ, కౌన్సిలర్లు కోమటి స్వర్ణలత, భూక్య సరోజన, భాగ్యరెడ్డి, వల్లపు రాజు, రమేశ్, పట్టణ మాజీ అధ్యక్షుడు డా.అక్కు శ్రీనివాస్, మండల అధ్యక్షుడు బంక చందు, అక్కన్నపేట మండల అధ్యక్షుడు జంగపల్లి ఐలయ్య, నాయకులు చిత్తారి రవీందర్, బూరుగు కిష్టస్వామి, వీరన్న, కోమటి సత్యనారాయణ, తదితరులున్నారు.

### త్వరలోనే హుస్నాబాద్‌కు సీఎం రేవంత్............

ఎల్లమ్మ చెరువు బండ్ అభివృద్ధికి రూ.18 కోట్లు టెండర్ పూర్తి అయ్యి పనులకు సిద్ధంగా ఉందన్నారు. హుస్నాబాద్ పట్టణంలో ఏసిపి కార్యాలయం, మున్సిపల్ కార్యాలయ భవన నిర్మాణాలు పూర్తి అయ్యాయి అన్నారు. మార్కెట్, ఆర్టీవో కార్యాలయం, 150 పడకల ఆసుపత్రి, సర్వాయి పాపన్న గౌడ్ టూరిజం అభివృద్ధి, మహాసముద్రం గండి అభివృద్ధి, స్టేడియం, కొత్తపల్లి-హుస్నాబాద్ నాలుగు లైన్ల రహదారి మొదటి దశకు రూ.75 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. అన్నింటికి ఒకేసారి ప్రారంభించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కలను తీసుకువచ్చి ఫౌండేషన్ వేసుకుందాం అన్నారు.

## వైద్య విద్యార్థినికి ఆర్థిక మంత్రి చేయూత



**హుస్నాబాద్,నవంబర్ 7, (మనం న్యూస్):** నిరుపేద కుటుంబానికి చెందిన విద్యార్థిని ఉన్నత చదువు కోసం నేనున్నానంటూ రాష్ట్ర రవాణా, బీ.సీ.సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ముందుకు వచ్చి ఆర్థిక చేయూతను మంత్రి క్యాంపు కార్యాలయంలో గురువారం రూ.1.50 లక్షల చెక్కును విద్యార్థినికి అందజేసారు. మండలంలోని బల్లు నాయక్ తండాకు చెందిన లావుడ్య రమేశ్-లక్ష్మీ దంపతుల ద్వితీయ కుమార్తె లావుడ్య దేవి సిద్దిపేట జిల్లాలోని సురభి మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ వైద్య విద్యాకోర్సులో సీటు సంపాదించింది. కానీ ఉన్నత చదువులు చదవేందుకు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు మంత్రి పొన్నం దృష్టికి ఇటీవల లావుడ్య దేవి తన ఆవేదనను వెలిబుచ్చింది. స్పందించిన మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ తన తండ్రి పొన్నం సత్తయ్య చారిటబుల్ ట్రస్ట్ నుండి మొదటి సంవత్సరం హాస్టల్ ఫీజు రూ.1.50 లక్షల చెక్కును అందజేసారు. వైద్య కోర్సును వెంటనే పూర్తి చేసుకుని పేద ప్రజలకు వైద్యం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి, మండల అధ్యక్షుడు బంక చందు, పట్టణ మాజీ అధ్యక్షుడు డా.అక్కు శ్రీనివాస్, విద్యార్థిని తండ్రి లావుడ్య రమేశ్, తదితరులున్నారు.




## సైన్సే నా మతం.. జీవితాంతం దానినే ఆరాధిస్తా

**హుస్నాబాద్,నవంబర్ 7,(మనం న్యూస్):** సముద్రం నీలి రంగులో ఎందుకుంటుంది?ఆకాశం నీలి రంగులో ఉండటానికి కారణం ఏంటి?పగలు నక్షత్రాలు ఎందుకు కనపడవు? ఇలాంటి ప్రశ్నలకు తన పరిశోధనలతో శాస్త్రీయంగా నిరూపించిన అత్యున్నత ప్రతిభావంతుడు సర్ సి.వి.రామన్ అని సైన్సే నా మతం..జీవితాంతం దానినే ఆరాధిస్తాను అన్నాడని సర్ సి.వి.రామన్ ప్రధానోపాధ్యాయులు కాయిత నారాయ ణరెడ్డి అన్నారు. సర్ సి.వి.రామన్ జయంతి వేడుకలను స్థానిక సర్ సి.వి.రామన్ ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు నారాయణరెడ్డి మాట్లాడుతూ కేవలం రూ.200 ఖరీదు చేసే పరికరాలతోనే తన ప్రయోగాన్ని చేపట్టి విజయం సాధించారన్నారు. ఆ ప్రయోగానికి నోబెల్ బహుమతి వచ్చిందన్నారు. వైజ్ఞానిక శాస్త్రానికే వైద్యుడిలా మారి ప్రపంచానికి కాంతి పుంజమై నిలిచారని కొనియాడారు. సైన్సులో ఎవరూ చేయలేని సాహసాలను అత్యంత సునాయసంగా చేధించి ప్రపంచ వినువీధిలో భారత కీర్తి పతాకాన్ని రెపరెపలాడించిన ధృవతార సర్ చంద్రశేఖర్ వెంకటరామన్ (సి.వి.రామన్) అని అన్నారు. వైజ్ఞానిక రంగంలో ప్రపంచ దేశాలను తలదన్నేలా భారత్‌ను శక్తివంతంగా చూపి, అబ్బురపరిచే ప్రయోగాలకు నిలువెత్తు వేదికలా నిలాచారు అన్నారు. సర్ సి.వి.రామన్ వైజ్ఞానిక రంగంలో తొలి నోబెల్ అందుకున్న కాంతి పుంజం అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో విజ్ఞాన శాస్త్రవేత్తల పరిశోధన ప్రతిభను ఇనుమడింపజేసిన వ్యక్తిల్లో సర్ సి.వి.రామన్ మొదటివారన్నారు. సర్ సి.వి.రామన్‌ను విద్యార్థులందరూ ఆదర్శంగా తీసుకోని భవిష్యత్తులో ప్రఖ్యాత శాస్త్రవేత్తలుగా ఎదిగి మన మాతృభూమికి గొప్ప పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులున్నారు.

# రైతు రాజ్యమే కాంగ్రెస్ లక్ష్యం

**152 కోట్లతో ఆర్ బీ రోడ్డులకు మహార్దశ • నియోజక వర్గంలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తా**



**వట్‌పల్లి, నవంబర్ 07(మనం న్యూస్):** వట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో దామోదర్ రాజనర్సింహ, జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ శెట్కర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గంలో చైర్మన్ గా కొప్పుల లక్ష్మి శేషారెడ్డి, వైస్ చైర్మన్ గా ఈశ్వరయ్య తోపాటు 12 మంది పాలకవర్గం సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం మాట్లాడుతూ వట్టిపల్లి కాంగ్రెస్ హయాంలోనే వచ్చిందని, కాంగ్రెస్ హయాంలో మార్కెట్ కమిటీ మంజూరుతో వటపల్లి కి మహర్దశ వచ్చిందని భవిష్యత్తులో చుట్టుపక్కల మండలాలకు వట్టిపల్లి దీక్సుచిగా ఉండబోతుందని దామోదర్ రాజనర్సింహ అన్నారు. పేద ప్రజలకు ప్రభుత్వ వైద్యం అందుబాటులో ఉండేందుకు 12 కోట్లతో వట్టిపల్లి మండల కేంద్రంలో 30 పడగల ఆసుపత్రి నిర్మాణాన్ని చేపట్టామని, పది కిలోమీటర్ల ఒక పిఎస్సిని ఏర్పాటు చేస్తున్నామని ఆయన అన్నారు. ప్రభువు కాలంలో చుట్టుపక్కల మండలాలకు గట్టుపల్లి ముఖ్య కేంద్రంగా మారడం ఉందని తెలిపారు. 152 కోట్ల ఆర్ అండ్ బి, 50 కోట్ల పంచాయతీరాజ్ నిధులతో నియోజకవర్గంలోని రోడ్లకు మహర్దశ రానుందని అన్నారు. 2009 రేగోడు మండలానికి 21 కోట్లతో లిఫ్ట్ ఇరిగేషన్ పనులను ప్రారంభించి 2013లో పూర్తి చేశామన్నారు. ఈ పదేళ్ల కాలంలో టిఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం తో లిఫ్ట్ ఇరిగేషన్ పథకం నీరుగారిందన్నారు. లిఫ్ట్ ఇరిగేషన్ పథకానికి పూర్వ వైభవం తెచ్చి, అందులో భాగంగానే ఏడుకోట్లతో రేగోడు చౌదర్పల్లి కొత్వాల్ పల్లి చెరువులు నింపడానికై ఏడు కోట్లతో గ్రావిటీ కెనాల్ పనులకు శంకుస్థాపన చేశామన్నారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తుందని అందులో భాగంగా ఆందోల్ నియోజకవర్గం లో 307 కోట్లతో రుణమాఫీని రైతుల ఖాతాల్లో వేసామని మిగిలిన 20% రుణాలను సైతం త్వరలో మాఫీ చేస్తామన్నారు. ఇప్పటికే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి కమిటీలను ఏర్పాటు చేశామని, పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వట్టిపల్లి మండల అధ్యక్షుడు రమేష్ జోషి, గ్రంథాలయ చైర్మన్ అంజయ్య, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సంగమేశ్వర పాటిల్, మాజీ జడ్పీటీసీలు యాదగిరి, మల్లికార్జున్ పటిల్, మండల అధ్యక్షులు దిగంబర్ రావు, పీసీసీ డిలిగేట్ సభ్యుడు కిషన్, మాజీ ఎంపీపీ పత్రి విట్టల్, పీసీసీ డిలిగేట్ సభ్యుడు కిషన్, పార్టీ అధ్యక్షుడు దిగంబర్ రావు, మాజీ జడ్పీటీసీలు రాం రెడ్డి, యాదగిరి, రాజేందర్ పాటిల్, మాజీ ఎంపీటీసీ నరేందర్, మాజీ కో ఆప్షన్ చోటు మియా, నాయకులు సంగారెడ్డి, బసంత్ రావు, గోపాల్ రెడ్డి, యువజన నాయకులు వినయ్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, వెంకట్ రావు, ఖాజా, ఇస్మాయిల్, తదితరులు పాల్గొన్నారు.




## కార్పొరేట్ చెరలో ఎమ్మెల్సీ ఎన్నికలు..!

- ఎమ్మెల్సీ ఎన్నికల్లో కార్పొరేట్ ఓనర్లు..!
- కార్పొరేట్ ఓనర్ల వైపే బీజేపీ మొగ్గు
- హైదరాబాద్ సెగ్మెంట్ కార్పొరేట్ ప్రతినిధికే..!
- కరీంనగర్ మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ కూడా...?
- తపస్, ఏబీవీపీ నుంచి తీవ్ర వ్యతిరేకత

**మెదక్, నవంబర్ 7(మనం న్యూస్ ప్రతినిధి):** గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీల పదవీకాలం మార్చి 29 తో పూర్తి కానుండడంతో ఇప్పటి నుంచి ఎన్నికల వాతావరణం నెలకొంది. కరీంనగర్ నిజామాబాద్ మెదక్ ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాల సెగ్మెంట్ నుంచి పిఆర్టియు ఇప్పటికే వంగ మహేందర్ రెడ్డిని అధికారికంగా ప్రకటించగా, టిపిటియు, ఎస్టియు, తపస్ మొదలైన సంఘాలు అభ్యర్థి వేటలో ఉన్నాయి. అయితే తపస్ అభ్యర్థి ఎంపిక పట్ల పార్టీలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇదే ప్రాంతానికి చెందిన వ్యక్తిని కాదని, హైదరాబాద్ కు చెందిన ఓ కార్పొరేట్ స్కూల్ యజమానికి టికెట్ ఇవ్వడానికి బిజెపి నిర్ణయం తీసుకున్నట్లు చర్చ జరుగుతుంది. దీనిని తపస్ నాయకులు, ఏబీవీపీ, బిజెపి నాయకుల నుంచి వ్యతిరేకత వస్తున్నట్లు సమాచారం. ఇదే విషయమై పలువురు బిజెపి అధిష్టానానికి ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. కార్పొరేట్ పాఠశాలకు యజమాని అయినటువంటి వ్యక్తికి టికెట్ ఇస్తే తాము పనిచేయబోమని తపస్ సంఘ నాయకులు బాహాటంగానే చెబుతున్నారు. ఇప్పటికే హైదరాబాద్ టీచర్ ఎమ్మెల్సీ టికెట్ ఓ కార్పొరేట్ పాఠశాలకు చెందిన యజమానికి టికెట్ ఇవ్వగా, కరీంనగర్ సెగ్మెంట్ లో కూడా కార్పొరేట్ యజమానికి టికెట్ ఇవ్వడంపై బిజెపి వర్గాల్లో, తపస్ సంఘంలో అసహనం వ్యక్తం అవుతుంది. ప్రైవేట్ పాఠశాలలకు చెందిన ప్రతినిధిని పోటీకి నిలిపితే ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులైన తాము ప్రైవేటు పాఠశాలల ప్రతినిధికి ఏ విధంగా ఓట్లు అడగాలని ప్రశ్నిస్తున్నారు. కావాలంటే పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా కార్పొరేట్ ప్రతినిధులకు ఇచ్చుకోమని అంటున్నారు. ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ ఉపాధ్యాయులు, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల సమస్యలు కార్పొరేట్ వ్యక్తులు ఏ విధంగా పరిష్కరిస్తారని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇదే కనుక జరిగితే కార్పొరేట్ ప్రతినిధి ఓటమి ఖాయమని విశ్లేషకులు అంటున్నారు. ఏదేమైనప్పటికీ కరీంనగర్ మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ సెగ్మెంట్ నుంచి తపస్ అభ్యర్థిగా ఎవరికి టికెట్ దక్కుతుందో వేచి చూడాల్సిందే.

## కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్



**సంగారెడ్డి, నవంబర్ 7 (మనం న్యూస్ ప్రతినిధి):** కొండాపూర్ మండలం మల్కాపూర్లో పి ఏ సి ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా, రైతుల నుండి ధాన్యం సేకరణ ప్రక్రియను పరిశీలించి, సక్రమంగా నిర్వహిస్తున్నారా లేదా అని పరిశీలించారు. కేంద్రంలో ఉన్న వ్యవస్థలను, అందుబాటులో ఉన్న మౌలిక వసతులను పరిక్షించి, ఎటువంటి సమస్యలు తలెత్తకుండా క్షేత్ర స్థాయిలో అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులు తమ పంటను రాసులుగా పోసి ఉంచిన తీరును పరిక్షించి, ధాన్యంలో తేమ శాతాన్ని పరిశీలించారు.



# అక్షర సరస్వతికి.. మాజీ ఎమ్మెల్యే అండదండ



అక్షర సరస్వతికి... ఆసరా కరువు

తుంగతుర్తి నవంబర్ 5, (మనం న్యూస్)

వైద్యురాలు కావాలన్నది అనాధ బిడ్డ తపన అందు కూలి పనులు చేస్తూనే కష్టపడి చదివింది నీట్‌లో మార్కులు సాధించింది మంచిర్యాల ప్రభుత్వ మెడికల్ సీటు సాధించింది కనీసం పుస్తకాలు, దుస్తులు దబ్బులు లేక ఎప్పటిలాగే తాత, నానమ్మలతో కూలి వెళుతుంది. దీంతో చదల సరస్వతి గౌతమికి ఆసరా కరువైంది.. తను ఎప్పటిలాగే కూలినాలి పనులకు వెళ్తుంది.. వివరాలకెళ్తే సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం వెంపటి గ్రామానికి చెందిన శిగ గౌతమి తన మూడేళ్ల వయస్సు ఉన్నప్పుడే విధి వెక్కిరి ఛ్చిందో ఏమో తెలియదు కానీ తల్లిదండ్రులు మృతి చెందడంతో అనాధగా మారిపోయింది దీంతో కాటికి కాళ్ళు చాపే వయసు ఉన్న తాత శిగ రాములు, నాయనమ్మ వెంకటమ్మలు కూలీ నాలి చేస్తూ గౌతమి బాగోగులు చూసుకుంటూ చదువు చెప్పించారు గ్రామంలోని సర్కారు బడిలో ఐదో తరగతి ఆ తర్వాత పదవ తరగతి, ఇంటర్ మీడియట్ వరకు వసునూర్ ఆదర్శ పాఠశాలలో 10వ, తరగతి పూర్తి చేయడంతో పాటు

మిగతా 2లో...

- వైద్య చదువుకు డబ్బులు లేక కూలి పని
- సీటు సాధించిన ఫీజు కట్టలేని దయనీయస్థితి
- చిన్నతనంలోని తల్లిదండ్రులు కోల్పోయిన అనాధ ఆడబిడ్డ
- తాత నానమ్మ తో కలిసి కూలి నాలి చేస్తూ విద్యను అభ్యసించి నేడు మెడికల్లో అర్హత పొందిన వైనం
- వైద్య కళాశాలలో వైద్య విద్యార్థిగా తన కల నెరవేరేనా..?
- అప్పన్న హస్తం కోసం ఎదురుచూపు
- నిరుపేద విద్యార్థి గౌతమిపై మనం.. ప్రత్యేక కథనం..

మనం https://www.manamepaper.com/clip/26104 Nalgonda (6-11-2024)

## వైద్య విద్యార్థినికి రూ. 50 .వేల ఆర్థిక సాయం అందజేసిన కిషోర్

## ఆపద్బాంధవునికి అంతటా ప్రశంసల వెల్లువ

- మరో మారు ఉదార స్వభావాన్ని చాటుకున్న మాజీ శాసనసభ్యునికి నిరాజనం
- పదవి లేకున్నా.. పరోపకారమే ఆయన లక్ష్యం
- మనం కథనానికి స్పందన

**సూర్యాపేట/తుంగతుర్తి : నవంబర్ 7, (మనం న్యూస్)** సమస్య ఏదైనా పరిష్కారం కోసం తనవంతుగా నిరంతరం ముందుండే మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్. ముఖ్యంగా నిరుపేదలకు ఆర్థికంగా చేయూతనందించే విషయంలో పార్టీలకతీతంగా ప్రతిపక్షమ పాలక పక్షమా అనే వివక్ష లేకుండా సమస్య పరిష్కరించడంలో వెనకాడబోడనే అభిప్రాయం పార్టీలకతీతంగా సెగ్మెంట్ ప్రజల్లో మనసులో చోటు సంపాదించుకున్నారు మరోసారి నిరుపేద విద్యార్థినికి ఆర్థిక సాయం అందజేసి తన ఉదార స్వభావాన్ని చాటుకున్నారు ఇందులో భాగంగానే తుంగతుర్తి మండల పరిధిలోని వెంపటి గ్రామ నిరుపేద కుటుంబానికి చెందిన శిగ గౌతమి ఇటీవల వెల్లడిరచిన నీట్ ఫలితాల్లో ఎంబీబీస్ సాధించగా కాలేజీలో చేరడానికి ఫీజు కట్టలేక కూలి పనికి వెళుతున్న ఆ బిడ్డ ఆర్థిక పరిస్థితిని.. అక్షర సరస్వతికి.. ఆసరా కరువు అనే శీర్షికతో మనం.. ప్రత్యేక కథను ప్రచురించింది... దీంతో వెంటనే స్పందించిన తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ గౌతమి పరిస్థితి తెలుసుకొని తాను ఉన్నానంటూ మరోసారి తన ఉదార స్వభావాన్ని చాటుకొని దయనీస్థితిలో ఉన్న అనాధ బిడ్డ గౌతమికి హైదరాబాదులోని తన నివాసంలో రూ. 50 వేల ఆర్థిక సహాయంఅందించారు దీంతో తుంగతుర్తి నియోజకవర్గం ప్రజల్లో మరోమారు ఆపదల ఆపద్బాంధవుడై నిలిచిన మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కి నెటిజెన్లు ప్రశంసల వెల్లువ కురిపించారు పదవి ఉన్నా లేకున్నా తాను ఎప్పుడు.. నిరుపేదల పక్షాన పరోపకారమే.. ఆయన లక్ష్యం అనేది తన ద్రాతృత్వంతో మరోసారి బయటపడింది.. దీంతో నిరుపేద విద్యార్థి కుటుంబ సభ్యులు మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కి కృతజ్ఞతలు తెలిపారు ఈసందర్భంగా గాదరి మాట్లాడుతూ... కష్టపడి చదువుకొమ్మని పెంచిన నానమ్మ తాతయ్యలకు మంచిపేరు తేవాలని, డాక్టర్గా పేద ప్రజలకు సేవ చేయాలని విద్యార్థికి సూచించారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు తునికి సాయిలు, కొండగడుపుల నాగయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు దేశ బోయిన హరీష్ యాదవ్, జెక్కి సతీష్, విద్యార్థిని బాబాయి శిగ మధు తదితరులు పాల్గొన్నారు. చెల్లించే హృదయాలు గల దాతలు 9398919127 ఫోన్ పే/గూగుల్ పే ద్వారా గాని తుంగతుర్తి కెనరా బ్యాంక్ అకౌంట్ నెంబర్ 1938 108022252 ఐఎఫ్ఎస్సీ సీఎన్ఆర్బి 1938 గాని పంపగలరు.



# విద్యార్థులకు తపాలా సేవలపై అవగాహన



**హుజూర్ నగర్, నవంబర్ 07(మనం న్యూస్):** ఎస్ఆర్ఎమ్ బ్రైట్ స్కూల్ లో చదువుతున్న 1,2,3 తరగతి విద్యార్థులకు గురువారం పట్టణంలోని తపాలా కార్యాలయంలో తపాలా సేవలపై అధికారులు అవగాహన కల్పించారు.విద్యార్థులకు తపాలా విధులు, ఉత్తరాలు పంపడంలో ప్రాముఖ్యత,తపాలా మార్కుల ప్రాధాన్యతపై తపాలా అధికారులు ఉత్తరాలు సేకరించే విధానం వడపోత విధానం,సరఫరా చేసే విధానాన్ని ప్రత్యక్షంగా వీక్షించారు.పలువురు విద్యార్థులు ఉత్తరాలు రాయడం,వాటికి తపాలా మార్కులు అంటించడం వంటి ప్రక్రియలను ఆసక్తిగా గమనించారు.విద్యార్థుల సందేహాలను తపాలా అధికారులు నివృత్తి చేశారు. విద్యార్థులంతా తపాలా సేవల గురించి సాధికారత పొందిన ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఈ విహార యాత్ర విద్యార్థులకు ప్రత్యక్షంగా తెలుసుకోవడం కుతూహలం,సృజనాత్మకతను పెంచడం లక్ష్యంగా ఎస్ఆర్ఎం బ్రైట్ స్కూల్ పని చేస్తుందని స్కూలు ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోస్ట్ ఆఫీస్ ఐపీఓ సురేష్,పోస్ట్ మాస్టర్ కాజా, ఎంఓ కోటయ్య,అశోక్, తదితరులు, పాల్గొన్నారు.

# వృత్తి విద్యా కోర్సులకు ఉపాధి అవకాశాలు



**నేరేడుచర్ల, నవంబర్ 7 (మనం న్యూస్):** ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వృత్తి విద్య కోర్సులు చదువుకునే విద్యార్థులకు వెంటనే ఉపాధి అవకాశాలు లభిస్తాయని నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంచార్జ్ వెంకటరమణ అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల లో వృత్తి విద్యా కోర్సు లు ఓ ఏ, ఈ టి, ఏ సి పి కోర్సులు అభ్యసిస్తున్న మొదటి రెండో సంవత్సరం విద్యార్థులకు విద్యలో భాగంగా ప్రతి సంవత్సరం నిర్వహించే ఆన్ జాబ్ ట్రైనింగ్ కార్యక్రమాన్ని గురువారం ఇన్చార్జి ప్రిన్సిపల్ పి వెంకటరమణ ప్రారంభించారు .ఈరోజు విద్యార్థులు స్థానిక స్టేట్ వేర్ హౌసింగ్ గిడ్డంగులను సందర్శించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు ఓజేటి తరగతులను సద్వినియోగం చేసుకొని ప్రాక్టికల్ నాలెడ్జిని పెంపొందించుకోవాలని సూచించారు. విద్యార్థులు రెండు మాసాల పాటు విధిగా హాజర అవ్వాలని ఆదేశించారు. ఓజేటిలో తెలుసుకున్న విషయాలను ఎప్పటికప్పుడు నోటు పుస్తకాలలో రాసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మద్దిమడుగు సైదులు, శ్రీనివాసులు, వెంకన్న, వీరు నాయక్, ప్రసాద్, అపర్ణ, వీరేష్‌లు పాల్గొన్నారు.

# క్వాలిటీ వడ్లు విక్రయించి బోనస్ పొందాలి

- కలెక్టర్ త్రిపాఠీ



**మిర్యాలగూడ నవంబర్ 07 (మనం న్యూస్):** రైతులు క్వాలిటీ వడ్లను... ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి ప్రభుత్వం అందించే బోనస్ ను పొందాలని కలెక్టర్ త్రిపాఠి అన్నారు. గురువారం మిర్యాలగూడ మండలం యాద్గార్ పల్లి సమీపంలోని వైష్ణవి రైస్ మిల్ ప్రైవేట్ లిమిటెడ్ ను సందర్శించి... ధాన్యం కొనుగోలు తీరును పరిశీలించారు. ధరల చెల్లింపులపై రైతులతో మాట్లాడారు. మిల్లర్లు వడ్లను ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు తగ్గకుండా కొనుగోలు చేయాలని ఆదేశించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. నల్గొండ జిల్లా వ్యాప్తంగా 340 ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో 82 సన్న రకం, 258 దొడ్డు రకం కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. జిల్లాలో ఈ సీజన్ లో 7.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం అంచనా వేసినట్లు చెప్పారు. 2. 80 లక్షల మెట్రిక్ టన్నుల సన్న రకం ధాన్యం కాగా 4.70 లక్షల మెట్రిక్ టన్నుల దొడ్డు రకం దాన్యం రానుందన్నారు. కొనుగోలు కేంద్రాల నుంచి 30 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు చెప్పారు. రైతులకు రూ. 7 కోట్లు చెల్లించినట్లు తెలిపారు. జరిగిందన్నారు. ధాన్యం నిల్వ చేసేందుకు జిల్లా వ్యాప్తంగా 6 గోదాములను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, డీఎస్ఓ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ హరిబాబు, సివిల్ సప్లై డిటీ జావీద్, ఏడిఏ దేవ్ సింగ్, ఏవో సైదా నాయక్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, కర్నాటి లక్ష్మీనారాయణ, మిర్యాలగూడ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్, కార్యదర్శి వెంకటరమణ చౌదరి, ఆర్ఐ సత్యనారాయణ ఉన్నారు.



# ప్రతి ఇంట్లో వివరాలు అడిగి తెలుసుకోవాలి

- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్లగొండ, నవంబర్ 7 (మన ప్రతినిధి)** సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ , కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా గురువారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తన ఇంటికి సర్వే నిమిత్తం వచ్చిన ఎన్యుమరేటర్ కు వివరాలను తెలియజేశారు. ఎన్యుమరేటర్ ఆయేషా హమీరా జిల్లా కలెక్టర్ ఇంటి నెంబర్,ఇంటి యజమాని, తదితర వివరాలను అడిగి తెలుసుకొని ఇంటికి అతికించే స్టిక్కర్ పై నమోదు చేశారు. వార్డు కోడ్,బ్లాక్ తదితర కోడ్ నెంబర్లు నమోదు చేసుకోన్న ఆనంతరం పూర్తి వివరాలను ఎప్పుడు సేకరిస్తారని జిల్లా కలెక్టర్ ఎన్యుమరేటర్ ను ప్రశ్నించగా, 9వ తేదీ నుండి మరో సారి ఇండ్లను సందర్శించి పూర్తి వివరాలను సేకరిస్తామని తెలిపారు .ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కు సంబంధించి ఎన్యుమరేటర్ తో ఉన్న స్టిక్కర్, మ్యాప్,ఐ డి కార్డ్,ఇతర ఫారం లను పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ నివాస గృహం గోడకు స్టిక్కర్ ను అతికించారు . నల్గొండ ఆర్డిఓ అశోక్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ముసాబ్ అహ్మద్, సూపర్వైజర్ రోహిత్, తదితరులు ఉన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే



**కోండి మల్లేపల్లి, నవంబర్ 07 (మనం న్యూస్):** కొండమల్లెపల్లి మండల పరిధిలోని పెండ్లీపాకల గ్రామం వద్ద ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి, వరి ధాన్యం సేకరణ రికార్డును పరిశీలించి,రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని అధికారులను ఆదేశించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందులు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని రైతులకు సూచించారు. అన్నదాతలు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి, మాజీ ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీదర్ రెడ్డి,మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు ఉట్కూరి వేమన్ రెడ్డి, జడ్పీటిసి సలహాదారుడు యుగంధర్ రెడ్డి,యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ,మాజి ఎంపీపీ బిక్కు నాయక్,మాజి సర్పంచులు పాప నాయక్, దొండేటి మల్లా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటయ్య,యువ నాయకులు సుభాష్ నాయక్, కేతావత్ నాయక్, హేమ్లా నాయక్, ఏ ఈ ఒ, డి టి సి ఎస్. హన్మంతు శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలి



**కోదాడ,నవంబర్ 7(మనం న్యూస్):** రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు అయి సంవత్సరం గడుస్తున్నా పెన్షనర్ల సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య అన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని కార్యాలయంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో వారు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.ప్రభుత్వం ఐదు డీఏలు ఇవ్వాల్సి ఉండగా ఒక డీఏ మంజూరు చేసి అది కూడా 17 వాయిదాలలో ఇస్తాననడం చాలా బాధాకరం అన్నారు.నగదు రహిత వైద్య సేవలు అందించడంతోపాటు కమ్యూటేషన్ పెన్షన్ 135 నెలలకు తగ్గించాలనే రెండు ప్రధాన సమస్యలపై రాష్ట్ర నాయకత్వం పిలుపుమేరకు ప్రభుత్వంపై పోరాడేందుకు పెన్షనర్లు సిద్ధంగా ఉండాలన్నారు. ఒకటో తారీకు పెన్షన్ ఇవ్వడం తప్ప ప్రభుత్వం తమ ఏ ఒక్క సమస్యను పరిష్కరించలేదన్నారు.ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి శరత్ బాబు,ఖమ్మం జిల్లా అధ్యక్షులు కృష్ణయ్య,సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లు రాంబాబు,సుబ్బయ్య,కోదాడ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు,రఘు వరప్రసాద్, హమీద్ ఖాన్,పొట్ట జగన్మోహన్ రావు,విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానోపాధ్యాయుడి వెంటనే సస్పెండ్ చేయాలి





- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మం పాటి శంకర్

**చండూరు, నవంబర్ 7( మనం న్యూస్):** పేద మధ్యతరగతి విద్యార్థుల మధ్యాహ్నం భోజనం బిల్లులు తన అకౌంట్ లో వేసుకుంటూ విద్యార్థుల కడుపు కొడుతున్న చండూరు ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎడ్ల బిక్షం ని తక్షణమే సస్పెండ్ చేయాలి అనీ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మం పాటి శంకర్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక జెడ్ పి హెచ్ హై స్కూల్ ముందు విద్యార్థులతో కలిసి ఖాళీ అన్నం ప్లేట్లతో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్ లు మాట్లాడుతూ పాలక ప్రభుత్వాలు ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పేద మధ్యతరగతి విద్యార్థులకు మధ్యాహ్న భోజన అందించాలని దృఢ సంకల్పంతో విద్యార్థులకు మంచి నాణ్యమైన భోజనం అందించాలని చూస్తుంటే విద్యాబుద్ధులు నేర్పించాల్సిన గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు పేద మధ్యతరగతి విద్యార్థుల పొట్ట కొట్టి మధ్యాహ్న భోజనం నాణ్యంగా అందించకుండా పిల్లలతోటి అన్నం వడ్డించడం చేస్తున్న అతనిపై తగిన విచారణ చేసి తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఇలాంటి వ్యక్తులు మండల కేంద్రంలోని ఒక పెద్ద పాఠశాలలో పనిచేస్తే విద్య వ్యవస్థ ఎటు పోతుందని, తక్షణమే నల్గొండ జిల్లా విద్యాశాఖ అధికారి, జిల్లా కలెక్టర్ స్పందించాలని కోరారు.గతంలోమధ్యాహ్న భోజన కార్మికుల మహిళలను ఇబ్బందులకు గురిచేయడమే కాక పాఠశాలలో విద్యార్థులు తినే మధ్యాహ్న భోజనం సంబంధించిన కూరగాయలు సరుకులు ఇతర వస్తువులు స్వయంగా తానే తీసుకొచ్చి ఇచ్చి మధ్యాహ్న భోజన కార్మికులకు వచ్చే బిల్లులను మొత్తం వంట మనుషుల అకౌంట్లో వేయాల్సింది పోయి స్వయంగా తనే అకౌంట్లోనే వేయించుకుంటూ మధ్యాహ్న భోజన కార్మికుల కడుపు కొడుతున్నారు. అని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలలో హజరురైన విద్యార్థుల సంఖ్యకు మధ్యాహ్నం భోజనం బిల్లులకు చాలా వ్యత్యాసం ఉంటుందని తక్షణమే ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన బిల్లులను తక్షణమే మధ్యాహ్న భోజనం వడ్డించే కార్మికుల అకౌంట్లో పడేవిధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో స్పందన,ప్రణవి, నవదీప్ , కిరణ్, మున్నా,జోసెఫ్,వంశి పాల్గొన్నారు.

# పింఛను లబ్ధిదారుల తిప్పలు

- గ్రామానికి రానీ పింఛన్ ఉద్యోగి
- మీరే రావాలి అని లబ్ధిదారులకు వార్నింగ్
- నేను వస్తే 70 రూపాయలు ఇవ్వాలని డిమాండ్





**చింతలపాలెం, నవంబర్ 7 (మనం న్యూస్ ):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా వద్ధులు, వికలాంగులు ఒంటరి మహిళల కోసం అందిస్తున్న ఆసరా పింఛన్లు ప్రతినెలా అందుకోవడానికి లబ్దిదారులు అనేక తిప్పలు పడాల్సివస్తుంది. అభివృద్ధికి ఢోకాలేదనీ చెబుతున్నా నాయాకులు, అధికారులు ప్రభుత్వం అందించే అనేక పథకాలు లబ్దిదారులకు ఎంతో సులువుగా అందజేస్తున్నామని గొప్పలు చెబుకోవడమే సరిపోతుందనీ పలువురు విమర్శలు చేస్తున్నారు. ప్రభుత్వం అందించే పింఛన్ డబ్బులు తీసుకోవడానికి లబ్దిదారులు కనీసం ఆటోల లో కూర్చోవడానికి, తమ సొంత వాహనాల్లో వెళ్లడానికి వికలాంగులు, వృద్ధులు అనేక అవస్థలు పడుతున్నారని గ్రామస్తులు చెబుతున్నారు. కొన్నిసార్లు పింఛన్ తీసుకోవడానికి వెళ్లి ప్రమాదాలకు గురవుతున్నారు. పింఛన్ డబ్బుల కోసం గ్రామాన్ని విడిచి చుట్టూ 50 కిలోమీటర్లు తిరిగి పింఛన్ డబ్బులు తెచ్చుకునే దుస్థితి నెలకొందని లబ్దిదారులు ఆవేదన చెందుతున్నారు.సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండలం పులిచింతల ప్రాజెక్టు కాలనీ నెమలి పూరి గ్రామం పంచాయతీ గా ఏర్పడి ఆరు సంవత్సరాలు అవుతున్న పించని లబ్ధిదారులు కోదాడ నియోజకవర్గం ద్వారకుంట వెళ్లి పింఛన్ తీసుకున్న పరిస్థితి ఏర్పడ్డది,ఈ పులిచింతల గ్రామం 150 మంది లబ్ధిదారులు పించనకు అర్హులు కాగా ఇంతకుముందు వారు పులిచింతల ముంపు గ్రామంలో ఉండటం వలన ఆ గ్రామపంచాయతీకి సంబంధించిన ఆర్ అండ్ ఆర్ సెంటర్ కోదాడ మండలం ఏర్పాటు చేయగా అక్కడ వారు నివాసించడానికి అనుకూలంగా లేకపోవడం వలన వారు చింతలపాలెం మండలం పులిచింతల ప్రాజెక్టు దగ్గర నివాసాలు ఏర్పాటు చేసుకోవడం వలన 2017-18లో ఆ ప్రాంతాన్ని గ్రామపంచాయతీగా ఏర్పాటు అయింది. అక్కడ కొన్ని కుటుంబాలు అక్కడ నివస్తారాలు ఏర్పరచుకొని ఉంటున్న అక్కడ పింఛన్లు లబ్ధిదారులు ప్రతినెల ఆటోలో కోదాడ మండలం ద్వారకుంట వెళ్లి పింఛన్ తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడ్డది. పింఛను ఇచ్చే అధికారి కి ఇక్కడికి వచ్చి ఒకరోజు పింఛన్ ఇవ్వమని చెప్పినా వారు వినకుండా ఇక్కడకు వస్తే ప్రతి మనిషి 70 రూపాయలు ఇవ్వాలి అనేది చెప్పటం తోటి లబ్ధిదారులు మాకు వచ్చేదే ఏమీ లేక మేము పెన్షన్ మీదనే ఆధార పడ్డాం అని వారిని వేడుకొనగా అయినా వారు ఎటువంటి మానవత్వం లేక అలా అయితే మీరు మా దగ్గరకు వచ్చే పింఛన్ తీసుకోవాలని చెప్పారు, తప్పేది లేక పింఛన్ కోసం లబ్ధిదారులు అందరూ అక్కడికే పోయి తీసుకుంటున్నారు, పోయే క్రమంలో ఆటోలు కానీ, సొంత వాహనాలలో కానీ తీసుకొని పోయేటప్పుడు అప్పుడప్పుడు ప్రమాదాల కు గురికావాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది అని ఆ గ్రామ పెన్షన్ లబ్ధిదారులు మొత్తుకుంటున్నారు. కనుక ప్రభుత్వ అధికారులు స్పందించి మా పెన్షన్లు మా ఊర్లోనే ఇప్పించగలరని మొరపెట్టుకుంటున్నారు.



# పత్తి కొనుగోలు చేయాలని రైతుల ధర్నా

**మర్రిగూడ, నవంబర్ 07(మనం న్యూస్ ):** మండలం లోని సరంపేట గ్రామంలో ఉన్న పత్తి మిల్లు వద్ద రైతులు తమ పత్తి ని కొనుగోలు చేయాలని ధర్నా చేశారు.ఆరుగాలం కష్టపడి పండించిన పత్తి ని కొనుగోలు చెయ్యడం లేదని సరంపేట, యరగండ్ల పల్లి పత్తి కొనుగోలు కేంద్రాల వద్ద పలువురు రైతులు ఆరోపిస్తున్నారు.రైతులు పెద్ద సంఖ్యలో సరంపేట రోడ్డు పై బైటాయించి పత్తి కొనుగోలు చేయాలని రాస్తారోకో నిర్వహించారు. ఈ సమాచారం తెలుకున్న స్థానిక ఎస్ ఐ రంగారెడ్డి, మర్రిగూడ తహసీల్దార్ బి. శ్రీనివాస్ ధర్నా చేస్తున్న స్థలానికి వెళ్లి రైతుల కు నచ్చజెప్పి పత్తి మిల్లు కొనుగోలు దారులతో మాట్లాడి సాయంత్రం రైతుల పత్తి కొనుగోలు అయ్యేవిధంగా చేశారు.






రేవంత్ బర్త్ డే స్పెషల్

## మూడు రంగుల జెండా బట్టి సింగమోలే కదిలినాడు

# సింహాసనం గెలిచినాడు

## రేవంత్ రెడ్డికి ముందు, తర్వాత కాంగ్రెస్

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటై పదేండ్లు దాటింది. సబ్బండ వర్ణాల కల సాకారం చేస్తూ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి దాదాపు దశాబ్ద కాలం తర్వాత రాష్ట్ర ప్రజలు అధికారం కట్టబెట్టారు. ఆ పార్టీ నేత అనుముల రేవంత్రెడ్డి సారథ్యంలో ప్రభుత్వం ఏర్పాటు చేసి దాదాపు ఏడాది కావస్తోంది. 2014లో రాష్ట్రం ఏర్పాటయ్యే నాటికి తెలంగాణ కాంగ్రెస్ నేతలు ద్వితీయ శ్రేణి నాయకులుగా, సీమాంధ్ర నేతల నాయకత్వానికి మద్దతుదారులుగా మిగిలారు. తెలంగాణ ఏర్పాటైన తర్వాత ఎవరికి వారే యమునా తీరే అన్నట్లు వ్యవహరించారే తప్ప.. స్వయం ప్రకాశిత నేతలు కరువయ్యారు. తెలంగాణ ఏర్పాటైన తర్వాత సొంత రాష్ట్రంలో సీఎంగా కేసీఆర్ రాజకీయ క్రీడబూతో ప్రధాన ప్రతిపక్ష పార్టీల నేతలందరినీ దాదాపు తన పార్టీలో చేర్చుకున్నా.., ప్రధాని నరేంద్ర మోది సారథ్యంలోని బిజెపి నుంచి సవాల్ ఎదురైనా.. రేవంత్ రెడ్డి సారథ్యంలో సీనియర్ నేతలతోపాటు యువతరం నాయకత్వంతో ఐక్యంగా పని చేసిన కాంగ్రెస్ పార్టీ.. ఫీనిక్స్ పక్షిలా 2023 ఎన్నికల్లో జయ కేతనం ఎగురవేసింది. గ్రామీణ ప్రాంతాలన్నీ హస్తం పార్టీకి జై కొట్టాయి. ఈ నేపథ్యంలో సొంత రాష్ట్రంలో ప్రతిపక్ష నాయకుడిగా, టీపీసీసీ అధ్యక్షుడిగా, అటుపై రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డిపై ఒక అవలోకనం..



### కాంగ్రెస్ పార్టీలో విలీనంపై మాట తప్పిన కేసీఆర్

తెలంగాణ కల సాకారం చేస్తే పార్టీని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేస్తామన్న కెసిఆర్ ఆచరణలో మాట తప్పారు. టీఆర్ఎస్.. ప్రస్తుత బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ అలియాస్ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు. 2014 ఎన్నికల్లో సొంతంగా పోటీ చేశారు. కాంగ్రెస్, జేపీ-టీడీపీ-జనసేన కూటమిగా వేర్వేరుగా పోటీ చేసినా.. తెలంగాణలో కేసీఆర్ సారథ్యంలోని టీఆర్ఎస్ (బీఆర్ఎస్) పార్టీకి సాధారణ మెజారిటీ కట్టబెట్టారు ప్రజానీకం. అటుపై ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన కేసీఆర్ ఫక్తు రాజకీయ క్రీడ ప్రదర్శించారు. సొంత రాష్ట్రం-సొంత పార్టీ, రాజకీయ పునరేకీరణ పేరిట కొత్త రాష్ట్రంలో రాజకీయ పార్టీల ఉనికి దెబ్బ కొట్టడానికి శత విధాల ప్రయత్నించారు.

### 2018లో టీఆర్ఎస్ ముందస్తు ఎన్నికల వ్యూహం ఇలా

2019లో సార్వత్రిక ఎన్నికలతోపాటు అసెంబ్లీ ఎన్నికలు జరిగితే ఓటమి తథ్యమన్న ముందు చూపుతో కేసీఆర్ తెలంగాణలో 2018లోనే అసెంబ్లీ ముందస్తు ఎన్నికలకు తెర తీశారు. నాటి తెలంగాణ ప్రభుత్వం పట్ల వ్యతిరేకతతో టీడీపీ అధినేత చంద్రబాబు, కేసీఆర్ ఇచ్చిన మాట తప్పారన్న కోపంతో కాంగ్రెస్ పార్టీ జత కట్టాయి. తెలంగాణ వ్యతిరేకులతో కాంగ్రెస్ పార్టీ జత కట్టిందని పేర్కొంటూ 2018 అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ ఆత్మ గౌరవ నినాదాన్ని రంగరించారు కేసీఆర్. ఆ ఎన్నికల్లో ఘన విజయం సాధించింది టీఆర్ఎస్. అటుపై అప్పటి తెలంగాణ ప్రభుత్వాధినేతగా కేసీఆర్ వైఖరిలో పూర్తిగా మార్పులు చోటు చేసుకున్నాయి. 2018లో సీఎంగా కేసీఆర్.. తనతోపాటు రాష్ట్ర హోంమంత్రిగా మహమూద్ అలీ మాత్రమే ప్రమాణం చేశారు. ప్రగతి భవన్ లోకి మంత్రులు, ఎమ్మెల్యేలకు ఎంట్రీ దూరమైంది. ఇది ప్రజల్లో వ్యతిరేకతకు బీజం వేసింది. ఫలితంగా 2019 లోక్సభ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ ఏడు సీట్లు గెలుచుకుని అధికార టీఆర్ఎస్ (బీఆర్ఎస్) పార్టీకి షాక్ ఇచ్చాయి. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో సొంత సీటు కొడంగల్ నుంచి ఓడిపోయినా.. మల్కాజిగిరిలో ఎంపీగా గెలుపొంది.. బీఆర్ఎస్కు రేవంత్ రెడ్డి కోలుకోలేని షాక్ ఇచ్చారు. అంతకు ముందు 2014లో కొడంగల్ ఎమ్మెల్యేగా గెలుపొందినప్పటి నుంచి రేవంత్ రెడ్డి.. కేసీఆర్కు ధీటుగా అదే స్టైల్లో మాట్లాడుతూ సామాన్యులకు చేరువయ్యారు. తన వాగ్ధాటితో అధికార పక్షంలో మంటలు రేకెత్తిం చారు. అవసరం లేకున్నా కాంగ్రెస్ ఎమ్మెల్యేలను బీఆర్ఎస్ (టీఆర్ఎస్)లో చేర్చుకున్నందుకు కేసీఆర్.. ప్రజల్లో వ్యతిరేకత కూడగట్టుకున్నారు.

### పంచ్ డైలాగులతో పొలిటికల్ హీట్ పాలనలో పరుగులు

ముఖ్యమంత్రి పీఠం అధిరోహించే వరకు రేవంత్‌రెడ్డిని అందరూ ఒక మాస్ పొలిటీషియన్‌గానే చూశారు. ఆయన కేవలం రాజకీయ నాయకుడే... పాలనలో బోల్తాపడడం ఖాయమని చాలా మంది అనుకున్నారు. కానీ రేవంత్‌రెడ్డి అటు మాస్ లీడర్‌గా ఇటు పాలనాధక్షుడిగా శభాష్ అనిపించుకున్నారు. పూర్తి సమాచారంతో పదునైన పంచ్ డైలాగ్‌లు విసురుతూ పొలిటికల్ హీట్‌ను పెంచుతూనే ముఖ్యమంత్రిగా పాలన పై పట్టు సాధించారు. మహామహులున్న అధికార కాంగ్రెస్ పార్టీలో తనదైన ముద్ర వేస్తూ అటు సంక్షేమాన్ని ఇటు అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారు. మాటల మాంత్రికుడిగా పేరున్న కేసీఆర్‌కు ధీటుగా పొలిటికల్ మైలేజ్ తీసుకుంటూనే పరిపాలనలోనూ ఔరా అనిపించుకుంటున్నారు. ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ఉద్యోగ నియామకాల్లోనూ రికార్డు బ్రేక్ చేశారు. ఏ సమయంలో ఏ అంశాన్ని తెరపైకి తేవాలో పూర్తి అవగాహన ఉన్న రేవంత్ గత కొన్ని నెలలుగా అదే చేస్తూ వార్తల్లో ప్రధానంగా నిలుస్తూ వస్తున్నారు. ఇక అత్యంత ప్రధానమైన మూసీ అంశాన్ని పరిశీలిస్తే... అది ఒక సాహసోపేత నిర్ణయమనే చెప్పవచ్చు. రాజకీయంగా ఎవరేమనుకున్నా డోంట్‌కేర్ అంటూ తను అనుకున్నది సాధించేందుకు పావులు కదుపుతూ వస్తున్నారు. మూసి పునరుజ్జీవ ప్రక్రియలో భాగంగా చేయాల్సినవన్నీ చేస్తూనే పనుల ప్రారంభానికి చర్యలు తీసుకుంటున్నారు. ఏదీఏమైనా అటు మాస్ లీడర్‌గా ఇటు మంచి అడ్మినిస్ట్రేటర్‌గా విమర్శకుల ప్రశంసలు సైతం రేవంత్‌రెడ్డి పొందుతుండడం గమనార్హం.



### కాంగ్రెస్ సీనియర్లతో ఇలా రేవంత్ మమేకం

2009, 2014లో టీడీపీ నుంచి కొడంగల్ ఎమ్మెల్యేగా గెలుపొందినా, మారిన పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీలో చేరిన రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్గా.. టీపీసీసీ అధ్యక్షుడిగా నియమించింది. అధి నాయకత్వం నిర్ణయాన్ని ఔదాల్చిన సీనియర్లు రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని అంగీకరించక తప్పలేదు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, జగ్గారెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, మల్లు భట్టి విక్రమార్క వంటి సీనియర్లు అప్పుడప్పుడు అసమ్మతి తెలిపినా అధిష్టానం.. టీపీసీసీలో జానా రెడ్డి వంటి సీనియర్లూ రేవంత్ రెడ్డికి అండగా నిలిచారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్- సీపీఐ సంయుక్తంగా కలిసి పోటీ చేశాయి. ప్రజా వ్యతిరేక విధానాలతో తెలంగాణ సబ్బండ వర్ణాలకు దూరమైన బీఆర్ఎస్ను, కేసీఆర్ను ఓడించారు రాష్ట్ర ప్రజలు. సీఎల్పీ నేత ఎంపికపై అప్పటి నల్లగొండ ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి, 2018-23 మధ్య సీఎల్పీ నేతగా ఉన్న మల్లు భట్టి విక్రమార్క అభ్యంతరం చెప్పినా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ససేమిరా అంది. రేవంత్ రెడ్డికే జై కొట్టింది. అలా సీఎల్పీ నేతగా, అటుపై సీఎంగా రేవంత్ రెడ్డి తెలంగాణ సీఎంగా బాధ్యతలు స్వీకరించారు.2023 డిసెంబర్ ఏడో తేదీన నాంపల్లిలోని ఎల్బీ స్టేడియం వేదికగా అంగరంగ వైభవంగా రేవంత్ రెడ్డి సారధ్యంలో ఇందిరమ్మ రాజ్యం కొలువు దీరింది. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఒంటి చేత్తో గెలిపించినా.. ఢిల్లీ నుంచి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీని అధికారిక వాహనంలో ముందు నిలిపి తెలంగాణ ఇచ్చిన తల్లి పట్ల గౌరవాన్ని ప్రదర్శించారు రేవంత్ రెడ్డి.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500037.Telangana state and Published From : Samrat Complex, Block A , Flat No : 8A, Saifabad, OPP : A G Office, Beside: Aranya Bhavan, Hyderabad, Pin : 500004, Telangana State, EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952.